# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





సంపుటి : 14 సంచిక : 348 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 7-12-2025 పేజీలు : 12 వెల రూ.3/


## పరకామణి చోరీ

# చిన్న దొంగతనమా?



- సెటిల్ చేయడానికి జగన్ ఎవరు?: సీఎం చంద్రబాబు ఫైర్
- పరకామణి చోరీపై జగన్ వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయన్న చంద్రబాబు
- బాబాయి హత్య తరహాలోనే దేవుడి సొమ్ముతో సెటిల్మెంట్లా అని ఫైర్
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టీకరణ
- నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని వ్యాఖ్యలు

**అమరావతి**

తిరుమల శ్రీవారి పరకామణి చోరీని 'చిన్న దొంగతనం'గా అభివర్ణిస్తూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని, జగన్‌కు దేవుడన్నా, భక్తులన్నా, ఆలయాల పవిత్రత అన్నా ఏమాత్రం లెక్కలేదని మండిపడ్డారు. శనివారం నాడు అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు."బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందామని మిగతా 2లో



## ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా విక్రమ్ పూల.. ఉత్తర్వుల జారీ 2

- రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్న విక్రమ్
- ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం
- ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు వాడకంపై తనిఖీలకు అధికారం

## అందుకే ఇలాంటి పరిస్థితులు 2

ఇండిగో సంక్షోభంపై కేటీఆర్





## నేషన్ ఫస్ట్ నుంచి నారీ శక్తి వరకూ ప్రగతిపథంలో భారత్..

మోదీ శక్తివంతమైన ప్రసంగం


వివరాలు 2 లో..

# సైన్యానికి త్రీడీ బంకర్లు

హైదరాబాద్ ఐఐటీ స్టార్టప్ ఆవిష్కరణ.. రోబోటిక్ హస్తంతో త్రీడీ ప్రింటింగ్ 2



## హిల్ట్ పాలసీపై స్టేకు తెలంగాణ హైకోర్టు నిరాకరణ..




- ప్రభుత్వానికి ఊరట
- ఇది కేవలం విధానపరమైన ప్రకటనేనన్న ప్రభుత్వ వాదనతో ఏకీభావం
- కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు

వివరాలు 2 లో..




## దమ్ముంటే అసెంబ్లీకి రా జగన్...

# తేల్చుకుందాం

2లో..

- మంత్రి అచ్చెన్నాయుడు సవాల్
- అసెంబ్లీకి వచ్చి చర్చించాలని జగన్‌కు మంత్రి అచ్చెన్నాయుడు సవాల్
- ప్రజా సమస్యలపై చర్చ వీధుల్లో కాదు సభలోనే జరగాలని వ్యాఖ్యలు
- ప్యాలెస్‌లకు పరిమితమై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శ
- తమ ప్రభుత్వం పారదర్శక చర్చకు సిద్ధంగా ఉందని స్పష్టీకరణ

## ‘ది మిడ్ నైట్ లైబ్రరీ’: (అందమైన ప్రయాణం )’




**పల్లె వెలుగు :డిసెంబర్ 06:** బ్రిటీష్ రచయిత మాట్ హైగ్ కలం నుండి జాలువారిన, అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్న నవల ‘ది మిడ్ నైట్ లైబ్రరీ’ కేవలం ఒక కాల్పనిక కథ మాత్రమే కాదుబీ ఇది మానవ ఉనికి యొక్క లోతైన ప్రశ్నలను ప్రశ్నించే ఒక తాత్విక ప్రయాణం. జీవితంలో మనం తీసుకునే ప్రతి ఎంపిక యొక్క ప్రాముఖ్యతను మరియు పశ్చాత్తాపం లేని జీవితం ఎలా ఉంటుందో ఈ నవల అద్భుతంగా చిత్రీకరిస్తుంది.తెలుగు అనువాదం డా: పార్థసారథి చిరువోలు .

**కథానాయిక మరియు కేంద్ర భావన**

కథా కేంద్రం నోరా సీడ్స్ అనే 35 ఏళ్ల యువతి. ఆమె జీవితం పశ్చాత్తాపాలు, వైఫల్యాలు మరియు తీరని కలలతో నిండిపోయి ఉంటుంది. తాను ఎంచుకున్న దారులన్నీ తప్పు దారులని, వాటి వల్ల తన వల్ల ఎవరికీ ఉపయోగం లేదని భావించి, నిరాశకు గురై ఆత్మహత్యకు ప్రయత్నిస్తుంది. మరణానికి, జీవితానికి మధ్య ఉన్న ఆ అసాధారణమైన స్థితిలో, నోరా ఒక మర్మమైన ప్రదేశానికి చేరుకుంటుంది: అదే మిడ్ నైట్ లైబ్రరీ. ఈ గ్రంథాలయం కేవలం పుస్తకాలతో నిండి ఉండదుబీ ఇక్కడ ప్రతి పుస్తకం నోరా యొక్క ప్రత్యామ్నాయ జీవితాన్ని (%ాశ్రీవతీఅఠవ ాఱటవ%) సూచిస్తుంది. తన జీవితంలో తీసుకున్న నిర్ణయాలను వెనక్కి తీసుకుంటే లేదా వేరే ఎంపికను ఎంచుకుంటే, ఆ జీవితం ఎలా ఉండేదో ఈ పుస్తకాలు తెలుపుతాయి. లైబ్రరీ యొక్క సంరక్షకురాలు, నోరా చిన్ననాటి పాఠశాల లైబ్రేరియన్ మిసెస్ ఎల్మ్, ఈ ప్రయాణంలో ఆమెకు మార్గదర్శిగా నిలుస్తుంది.

**అసంపూర్ణ జీవితాల అనుభవం**

మిడ్ నైట్ లైబ్రరీ నోరాకు ఒక అద్భుతమైన రెండో అవకాశాన్నిస్తుంది. ఆమె చేయని ఎంపికల కోసం పశ్చాత్తాపపడకుండా, ఆ జీవితాలను ప్రత్యక్షంగా జీవించడానికి అనుమతిస్తుంది. ఆమె ప్రయత్నించిన ప్రత్యామ్నాయ జీవితాలలో కొన్ని:ఒలింపిక్ స్విమ్మర్‌గా జీవితం: చిన్నతనంలో ఈతను వదిలేసినందుకు పశ్చాత్తాపపడి, ఆ జీవితంలోకి వెళ్తుంది.రాక్‌స్టార్ భార్యగా జీవితం: తన మాజీ ప్రియుడితో కలిసి ఉండి ఉంటే ఎలా ఉండేదో చూస్తుంది. గ్లేసియాలజిస్ట్‌గా జీవితం: తనకు ఇష్టమైన ఆర్కిటిక్‌లో శాస్త్రవేత్తగా ఉండి ఉంటే ఎలా ఉండేదో అనుభవిస్తుంది. పబ్ యజమానిగా జీవితం: తన సోదరుడితో బలమైన అనుబంధంతో ఉండి ఉంటే ఎలా ఉండేదో చూస్తుంది. ఈ ప్రతి జీవితంలో, నోరా ఆశించిన సంతోషం లేదా సంతృప్తి లభించదు. బయట నుండి చూసినప్పుడు విజయవంతంగా కనిపించినా, ప్రతి జీవితంలోనూ ఏదో ఒక లోపం, ఏదో ఒక కొత్త పశ్చాత్తాపం ఎదురవుతుంది. దీని ద్వారా రచయిత హైగ్ అందించే ముఖ్య సందేశం ఏమిటంటే: పరిపూర్ణ జీవితం (Perfect Life) అనేది ఏదీ ఉండదు. ప్రతి జీవితానికి దాని సొంత బాధలు, సవాళ్లు ఉంటాయని నోరా తెలుసుకుంటుంది.

**తాత్విక కోణాలు మరియు ముగింపు**

నవల యొక్క ప్రధాన బలం దాని తాత్విక పరిశీలన. నోరా తన ప్రత్యామ్నాయ జీవితాలను అనుభవిస్తున్నప్పుడు, ఆమెకు ఒక ముఖ్యమైన సత్యం బోధపడుతుంది: పశ్చాత్త అనేది భవిష్యత్తును అడ్డుకునే ఒక మానసిక సంకెళు. తాను ‘చేసి ఉండవలసింది’ అని బాధపడే బదులు, ‘ఇప్పుడు ఏమి చేయగలను’ అని ఆలోచించడం ముఖ్యమని అర్థం చేసుకుంటుంది.

అల్టిమేట్ లైఫ్ కోసం అన్వేషించే బదులు, ప్రస్తుతం తను జీవిస్తున్న జీవితంలోని చిన్న చిన్న అద్భుతాలను, అనుబంధాలను, ప్రేమను గుర్తించడం ద్వారానే నిజమైన సంతృప్తి లభిస్తుందని తెలుసుకుంటుంది.జీవించడం అంటే,వేదనను భరించడమే. ’ది మిడ్ నైట్ లైబ్రరీ’ అనేది నిరాశ నుండి ఆశ వైపు, పశ్చాత్తాపం నుండి స్వీయ-అంగీకారం వైపు చేసే ఒక అందమైన ప్రయాణం. జీవించడం అంటే,వేదనను భరించడమే

**రాము కోలా.దెందుకూరు**
**ఖమ్మం**

## మహిళలకు స్ఫూర్తి ప్రధాత




**కర్నూలు. డిసెంబర్ 06 . (పల్లె వెలుగు ):** మహిళలకు స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. ప్రపంచ మేధావి, బహుజనుల ఆరాధ్య దైవం, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి కర్నూలు జిల్లా మద్దూరు నగరు నందు గల యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి బాబాసాహేబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ హిందూకోడ్ బిల్లు ద్వారా సమాజంలో మహిళకు సముచిత స్థానం కల్పించేందుకు సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ గారు చేసిన కృషి మరువలేనిదని, హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు స్ఫూర్తి ప్రధాతగా చరిత్రలోనే కాకుండా మహిళల జీవితాలలో కూడా చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి ఆదర్శనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆమె అన్నారు.

# త్రిసాయుధ దళాల సేవలు ప్రశంసనీయం

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

త్రిసాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని, శనివారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తన వంతు విరాళాన్ని అందిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశ రక్షణలో త్రిసాయుధ దళాల త్యాగాలు, సేవలు సమానతరహా లేనివి అని, వారి కృషి దేశ ప్రజలకు ఎల్లప్పుడూ గర్వకారణమని పేర్కొన్నారు. మాజీ సైనికుల సేవలు దేశ భద్రతా వ్యవస్థలో అత్యంత కీలకమని ప్రత్యేకంగా అభినందించారు. త్రిసాయుధ దళాల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిధికి విరాళాలు అందిస్తున్న ప్రజలందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. సేవా భావంతో ముందుకు వస్తున్న ప్రజల సహకారం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎస్.ఆర్. రత్న రూత్, సూపరింటెండెంట్ మహేంద్రమ్మ, సిబ్బంది రఫిక్ అహ్మద్, పుష్పలత,



క్యామరిన్‌తో పాటు పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు. ప్రజల విరాళాలతో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలి

**- ప్రజా పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం**
**- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం**
**- పాత, కొత్త తేడా లేకుండా నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలి**





**భూపాలపల్లి డిసెంబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని, ప్రజా పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం మొగుళ్ళపల్లి మండలం రంగాపురం, ఇస్సిపేట, ములుకలపల్లి, పిడిసిల్ల గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలలో అభివృద్ధి శూన్యమన్నారు. గ్రామాల్లో నాయకులు పాత, కొత్త తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రెండేళ్లలో భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి పనులను చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## క్రిస్మస్ వేడుకలకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి ఆహ్వానం



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో డిసెంబర్ 18 వ తేదీ సాయంత్రం 6:00 గంటల నుండి ఎస్పీజీ గ్రౌండ్స్ నందు జరుగు కల్వరి గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు గౌరవనీయులైన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ఎండి. ఫరూక్ ని , నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని కల్వరి టెంపుల్ ప్రతినిధులు ఈరోజు నంద్యాలలోని వారి క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కల్వరి టెంపుల్ వ్యవస్థాపకులు డా. పి. సతీష్ కుమార్ గారు అధ్యక్షతన జరిగే ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని, ఎన్ఎండి ఫిరోజ్ ని ఆహ్వానించడం జరిగిందని ప్రతినిధులు తెలియజేశారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన డిహెచ్పిఎస్ నాయకులు



**భూపాలపల్లి డిసెంబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు డాక్టర్, బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్నికి పూలమాల వేసి నివాళులర్పించిన నివాళు లార్పించారు. అనంతరం డిహెచ్ పేస్ జాతీయ సమితి సభ్యురాలు పొన్నగంటి లావణ్య, జిల్లా కార్యదర్శి రాసపల్లి భద్రయ్య మాట్లాడుతూ.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం,అసమానతలు లేని సమాజం కోసం చేసిన పోరాటం మరువలేనిది.బాబా సాహెబ్ ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి తెలిపారు. దళితుల ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం కొరకు కుల వివక్షత నిర్మూలన కొరకు పోరాటాలు చేస్తామని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ని బలోపేతం చేయాలని, దళితులకు స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తూ. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు రిజర్వేషన్ల సాధన కోసం డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సమితి సభ్యురాలు పొనగంటి లావణ్య, జిల్లా కార్యదర్శి రాసపల్లి భద్రయ్య, నేరెళ్ల జోసెఫ్,పెద్దమామల సంధ్య, పీక రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా నూతన కమిటీ ఎన్నిక

### జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా సాయి ఉదయ్, రంగప్ప



జిల్లా కార్యదర్శి రంగప్ప



జిల్లా అధ్యక్షులు సాయి ఉదయ్

**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 6**

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి ఉదయ్, రంగప్ప మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా 50వ స్వర్ణోత్సవ మహాసభలు డిసెంబర్ 4, 5 తేదీల్లో ఆలూరులో నిర్వహించాము. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.15,000 మంది విద్యార్థులతో విద్యార్థి ప్రదర్శన మరియు బహిరంగ సభ నిర్వహించాము. అనంతరం మండలాల నుంచి 150 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. మహాసభలో ప్రభుత్వ విద్యా రంగం బలోపేతంకై మరియు ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని అరికట్టేందుకు ఎలాంటి పోరాటాలు చేయాలి ఆ పోరాటాల్లో విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయాలని చర్చలు జరిగాయి. మహాసభ తీర్మానాలు చేసింది. 1.జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం. 2.ఆదోని మెడికల్ కాలేజీని ప్రైవేటీకరణ రద్దు చేయాలని. 3.జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని. 4.ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం వసతిని కల్పించాలని, 5. రాయలసీమ యూనివర్సిటీ ఉర్దూ యూనివర్సిటీ క్లస్టర్ యూనివర్సిటీలో అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని తీర్మానాలు చేశాము. రాబోయే కాలంలో ఈ తీర్మానాలపై ఎస్ఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తుందని తెలియజేస్తున్నాము. అనంతరం నూతన ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా కమిటీని 25 మందితో ప్రతినిధులు ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా సాయి ఉదయ్, జిల్లా కార్యదర్శిగా రంగప్ప, జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, సంయుక్త , అంజి, శశిధర్ మరియు జిల్లా సహాయ కార్యదర్శిగా ఆర్యన్, రాము, ఉమేష్, వినోద్, ఆహ్వానితునిగా అబుబక్కర్ మరియు 14 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ముఖ్యమంత్రి ఇంద్రధనస్సు పథకాలు దివ్యాంగుల అభివృద్ధికి దోహదం చేస్తాయి మంత్రి ఫరూక్

### మంత్రి ఫరూక్ ను క్యాంపు కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలిపిన నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఇంద్రధనస్సు పేరుతో దివ్యాంగులకు ప్రత్యేక పథకాలు ప్రకటించిన నేపథ్యంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎం.పీ.వి.రమణయ్య రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి ఫరూక్ ను సంఘం ప్రతినిధులు శాలువాతో సత్కరించి కూటమి ప్రభుత్వ దివ్యాంగుల పథకాలకు హర్షం ప్రకటించారు. సంఘం ప్రతినిధులకు మంత్రి ఫరూక్ కు మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రకటించిన దివ్యాంగుల ఇంద్రధనస్సు పథకాలు రాష్ట్రంలో దివ్యాంగుల అభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం,సబ్సిడీ రుణాలు పునరుద్ధరించడం,ప్రత్యేక కళాశాలలు, క్రీడా ప్రాంగణాలు నిర్మించడం, దివ్యాంగ భవనాలు ఏర్పాటు చేయడం, స్థానిక సంస్థలు, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ లో దివ్యాంగులకు నామినేటెడ్ విధానంలో ప్రాతినిధ్యం కల్పించడం దివ్యాంగుల భవిష్యత్తు పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెన్షన్ దివ్యాంగులకు మూడువేల నుండి ఆరు వేలకుకు పెంచిన విషయం గుర్తు చేశారు. టిడ్కో గృహాలలో గ్రౌండ్ ఫ్లోర్ లో దివ్యాంగులకు ఇల్లు కేటాయిస్తామని,దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివ్యాంగుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య మాట్లాడుతూ నంద్యాల జిల్లాగా ఏర్పడినప్పటికీ, దివ్యాంగుల శాఖ కార్యాలయం కర్నూలు ఉమ్మడి జిల్లాకు కలిపి ఒకటే కర్నూలులో ఉన్నదని, నంద్యాలలో జిల్లా దివ్యాంగుల శాఖ కార్యాలయం ఏర్పాటు చేసి అధికారులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య లతోపాటు సంఘం ప్రతినిధులు హనీ ఖాన్, కరీముల్లా, లయన్స్ క్లబ్ సభ్యులు వాసు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన మంత్రి ఎన్.ఎండి. ఫరూక్

### అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం: మంత్రి ఫరూక్.



పల్లె వెలుగు నంద్యాల

నంద్యాల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండి. ఫరూక్ శనివారం నంద్యాలలోని తన క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎండి. ఫరూక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ చేసిన కృషికి గుర్తింపుగా ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి సైతం ఆయన్ను "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించాయని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఫరూక్ తెలిపారు . అలాగే డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు పాటుపడిన కృషిని స్మరిస్తూ. కులాల మతాల మధ్య విభేదాలు లేకుండా మనమంతా ఒకటే ప్రజలంతా ఒకటే అని చాటి చెప్పిన మహనీయుని గురించి తలుచుకుంటూ ఆయన రచించిన రాజ్యాంగం వలన ఈరోజు మనమంతా జీవిస్తున్నామన్నారు. భారతదేశంలోని ప్రజలందరూ ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నారంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన అని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎంతో గొప్పదని మంత్రి ఫరూక్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీదేవి , నాగార్జున , నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుమలత , జెపి , బ్యాంకు తిమ్మయ్య , మాజీ కౌన్సిలర్ దేవరపాటి రవికుమార్ , కొండారెడ్డి , నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , కామణి మల్లికార్జున , బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్తా , మిద్దె ఉసేని , త్రిలింగేశ్వర్ రెడ్డి , రంగ ప్రసాద్ , ఓబుల్ రెడ్డి , అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా 63 హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు





### నైపుణ్యతను పెంచుకోని పోలీసులకు దీటుగా విధి నిర్వహణ చేస్తున్నారు మీ సేవలు అభినందనీయం

### హెూంగార్డ్స్ సంక్షేమానికి అన్నివేళలా అండగా ఉంటూ నా వంతు కృషి చేస్తా

### జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్

నంద్యాల పట్టణంలోని స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం నందు 63 వ హెూంగార్డ్స్ హెూంగార్డు వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ పాల్గొని హెూంగార్డు నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ "పోలీస్ శాఖలో నిస్వార్ధ సేవయే మా దృఢ నిశ్చయము అనే ఉదేశ్యముతో నిష్కామ సేవ చేస్తున్నా హెూం గార్డ లందరికి నా అభినందనలు. సమాజ సేవలో, శాంతి భద్రతలు పరిరక్షించుటలో పోలిసులతో కలిసి పని చెయ్యడం గొప్పదని,పోలీసు సిబ్బందితో పోలిస్తే హెూంగార్డులకు సౌకర్యాలు తక్కువ ఉన్నా కూడా కొన్ని సంధర్భాలలో వారి కంటే ఎక్కువ సేవ చేస్తున్నారు. ఈ విషయంలో నంద్యాల జిల్లా పోలీస్ శాఖ తరపున హెూంగార్డులకు అభినందనలు తెలిపారు. బ్రిటిష్ పాలన నుండి దేశం అప్పుడే విముక్తి పొంది ఉన్న తరుణములో ప్రజలకు అందుబాటులో ఉంటూ రక్షణ కల్పిస్తూ సమాజములో చలరేగే అలజడులను శాంతి యుతంగా అదుపు చేసేందుకు ఇతర సేవలు అందించేందుకు అనువుగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛంద సేవ సంస్థలు ఏర్పాటు చేసుకోవాలని 1959 మార్చి నెలలో కేంద్ర కేబినేట్ మరియు హెూం మంత్రిత్వ శాఖ సిఫార్సు చేయటము జరిగింది. 1962 చైనా యుద్ధానంతరము ఫీల్డ్ మార్షల్ జనరల్ కరియప్ప సలహా మేరకు స్వచ్ఛంద సేవ బృందాలను హెూంగార్డ్స్ గా గుర్తించాలని దేశ వ్యాప్తంగా అదే పేరుతో పని చేయించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. అలా 1963 లో హెూంగార్డ్స్ ఆర్గనైజేషన్ మొట్టమొదట ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభించబడింది. నంద్యాల జిల్లాలో మొత్తం 397 మంది హెూంగార్డ్స్ చట్టం & శాంతి భద్రతల నిర్వ హణ, ట్రాఫిక్ నియం త్రణ, క్రైమ్ కంట్రోల్, డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, వివిధ కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, దేవస్థాన భద్రత, తదితర సాం కేతిక కేటగిరీల్లో విధు లు నిర్వహిస్తున్నారు.క్రింది సంస్థల్లో 97 మంది హెూం గార్డ్స్ డిప్యూటేషన్లో మొత్తం సేవలం దిస్తున్నారు: శ్రీశైలం దేవస్థానం – 40 మంది. అహెూబిలం దేవస్థానం – 10 మంది. మహానంది దేవస్థానం – 03 మంది. అగ్నిమాపక శాఖ – 16 మంది. ఉపజైళ్లు – 05 మంది. ఆర్టీఓ – 10 మంది. సెంట్రల్ వేర్ హౌస్ 03 మంది. ప్రసార్ భారతి 03 మంది. అగ్ని ప్రమాదాలు, వరదలు, అంటువ్యాధులు వంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు విధులు నిర్వహించటం, మత సామరస్యాని కాపాడటం, ఆర్థిక, సామజిక, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనడం, ఇవ్వని హెూంగార్డ్స్ విధులే. అలాగే మన నంద్యాల పరిధిలో జరుగుతున వి.వి.ఐ.పి., కార్తీకమాసం,ఎలక్షన్ బందోబస్తూ, ఇతర ప్రభుత్వ కార్యక్రమ బందోబస్తూ విధులు నిర్వహించుచున్నారు. అందుకే ప్రభుత్వము వారు వీరి సేవలను గుర్తించి వారికీ డ్యూటీ అలవెన్సు కూడా పెంచడము జరిగిందని తెలియజేశారు. అనంతరం ఈ సంవత్సర కాలంలో పలు విభాగాలలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన హెూంగార్డులకు ప్రశంసా పత్రాలను అందజేయడంతో పాటు వారి పిల్లలు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను మెరిట్ స్కాలర్షిప్ లను అందజేస్తు జిల్లా ఎస్పీ గారు అభినందించారు. పోలీస్ శాఖ చేపట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమాలలో పోలీసులతో సమానంగా తమకు సమున్నత స్థానం కల్పిస్తున్న జిల్లా ఎస్పీ కి హెూంగార్డ్స్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం. జావళి ఐపీఎస్, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ , ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ , ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు ,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు,మంజునాథ్, సురేష్ బాబు ఆర్ ఎస్ ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి భద్రతల్లో హెూంగార్డుల సేవలు కీలకం

### – పోలీసులతో సమానంగా విధులు: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్
### – ఘనంగా 63వ హెూంగార్డుల ఆవిర్భావ దినోత్సవం
### – క్రీడా విజేతలకు బహుమతుల అందజేత




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

శాంతి భద్రతల పరిరక్షణలో హెూంగార్డులు పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్నారని, వారి సేవలు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. శనివారం కర్నూలు జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో 63వ హెూంగార్డుల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ విక్రాంత్ పాటిల్.. సాయుధ హెూంగార్డుల ప్లటూన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించి, పరేడ్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 1963లో ప్రారంభమైన హెూంగార్డుల వ్యవస్థ ప్రస్తుతం పోలీసు శాఖలో అంతర్భాగంగా మారిందన్నారు. సాధారణ బందోబస్తు మొదలుకొని క్లిష్టమైన విధుల వరకు అన్ని విభాగాల్లోనూ హెూంగార్డులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ, నిజాయితీ, క్రమశిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను పెంచాలని సూచించారు. పోలీసు సిబ్బందితో సమానంగా హెూంగార్డుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ భరోసా ఇచ్చారు.

విజేతలకు బహుమతులు – రిటైర్డ్ సిబ్బందికి సన్మానం దినోత్సవం సందర్భంగా హెూంగార్డులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎస్పీ బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పదవీ విరమణ పొందిన నలుగురు హెూంగార్డులు (శ్రీనివాస శెట్టి, శేషమ్మ, వీరమ్మ, హసినా బేగం)ను ఎస్పీ శాలువా, పూలమాలలతో సన్మానించారు. వారికి శాఖాపరంగా ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున కాంట్రిబ్యూషన్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, డీఎస్పీలు బాబు ప్రసాద్, ఉపేంద్ర బాబు, హెూంగార్డ్స్ డీఎస్పీ ప్రసాద్, పోలీసు వెల్ఫేర్ డాక్టర్ స్రవంతి, సీఐలు మధుసుధన్ రావు, చంద్రబాబు నాయుడు, నాగరాజా రావు, మన్సురుద్దీన్, ఆర్ఐలు పోతల రాజు, జావేద్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్కు ఘన నివాళి..ఇందిరమ్మ కట్ట వద్ద విగ్రహానికి పూలమాలలు

### – నివాళులర్పించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కల్లూరు:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. శనివారం కల్లూరులోని ఇందిరమ్మ కట్ట వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను, రాజ్యాంగం ద్వారా ఆయన అందించిన ఫలాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్మరించుకున్నారు.

# కల్లూరులో అభివృద్ధి పరుగు.. రూ. 3.39 కోట్ల పనులకు శంకుస్థాపన

**- పలు డివిజన్లలో భూమి పూజ చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**

**- పాల్గొన్న మున్సిపల్ కమిషనర్, కూటమి నాయకులు**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలోని కల్లూరు అర్బన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి పేర్కొన్నారు. కల్లూరులోని పలు వార్డుల్లో శనివారం ఆమె పర్యటించి, దాదాపు రూ. 3 కోట్ల 39 లక్షల విలువైన వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ముఖ్యంగా కల్లూరు అర్బన్ 21వ వార్డు పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ, ఎఫ్‌సీఐ (FCI) కాలనీ-2లలో రూ. 1 కోటి 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు మరియు డబ్ల్యూబీఎం (WBM) రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే, 20వ వార్డులోని వాసవి నగర్, జయరాం నగర్‌లలో రూ. 50 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు, 26వ వార్డు సవరమ్మ కాలనీలో రూ. 82 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆమె భూమి పూజ నిర్వహించారు. అనంతరం 35వ వార్డులోని ఉమా మహేశ్వర నగర్, కల్లూరు ఎస్టేట్ నాగుల కట్ట ప్రాంతంలో రూ. 67 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న డబ్ల్యూబీఎం మరియు బీటీ రోడ్డు పనులను ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే. పార్వతమ్మ, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, ఓర్వకల్లు మండల కన్వీనర్ బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. వీరితో పాటు క్లస్టర్ ఇంచార్జీ చరణ్ కుమార్ యాదవ్, నాయకులు బిసన్న, వెంకట స్వామి, శ్రీను, రవి, సతీశ్, రవి ప్రకాష్ రెడ్డి, ఏళ్ల నాగన్న, కొటేశ్ గౌడ్, రాములమ్మ, సచివాలయం ఉద్యోగులు, మున్సిపల్ అధికారులు మరియు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.వార్తలోని ముఖ్యాంశాలు (బాక్సు ఐటమ్ కోసం): 21వ వార్డు: రూ. 1.40 కోట్లు (సీసీ రోడ్లు, డ్రైనేజీలు), 26వ వార్డు: రూ. 82 లక్షలు (సీసీ రోడ్లు, డ్రైనేజీ), 35వ వార్డు: రూ. 67 లక్షలు (బీటీ, డబ్ల్యూబీఎం రోడ్లు), 20వ వార్డు: రూ. 50 లక్షలు (సీసీ రోడ్లు).

# అహార నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

**- అన్న క్యాంటీన్లను కమిషనర్ పి.విశ్వనాథ్ అకస్మిక తనిఖీ**

**- మరింత స్వచ్ఛత, సౌకర్యాలు మెరుగుపరచాలి**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలోని అన్న క్యాంటీన్లలో అహార నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ నిర్వాహకులకు ఆదేశించారు. శనివారం ఆయన కొండారెడ్డి బురుజు, కలెక్టరేట్ అన్న క్యాంటీన్లను అకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, నీటి వసతి, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత, వినియోగించే పదార్థాల నిల్వ విధానాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం రిజిస్టర్‌లో సంతకం చేసి రిమార్క్స్ నమోదు చేశారు. ఆహార నాణ్యతను ప్రతిరోజు పరిశీలించి తన దృష్టికి తీసుకోరావాలని నోడల్ అధికారులను ఆదేశించారు. సంబంధిత పారిశుధ్య తనిఖీదారుడు ప్రతి రోజూ విధిగా స్వచ్ఛత పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అన్న క్యాంటీన్లలోఎఫ్‌యస్‌యస్ఏఐ నియమాలు తప్పనిసరిగా అమలు చేయాలని కమిషనర్ సూచించారు. రోజువారీ వంట ప్రక్రియలో ఉపయోగించే ముడి పదార్థాలు తాజాగా ఉండాలని, పాతవి వెంటనే తొలగించాలని తెలిపారు. వంటశాలలో పాత్రలు, వంటసామగ్రి, ప్లేట్లు, గ్లాసులు ప్రతి వాడుకకు ముందు మరియు తరువాత సమగ్రంగా శుభ్రం చేయడం అనివార్యమని పేర్కొన్నారు. శుద్ధి చేసిన నీటినే వంటకు, తాగడానికి ఉపయోగించాలని, నీటి నాణ్యత పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని చెప్పారు. సిబ్బంది చేతి పరిశుభ్రత, గ్లౌవ్స్, క్యాప్, హెయిర్‌నెట్ వంటి భద్రతా ప్రమాణాలను విధిగా పాటించాలన్నారు. వినియోగదారుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కూర్చునే సౌకర్యాలు, నీటి సదుపాయాలు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మెనూలో పోషకాహార ప్రాధాన్యత ఉన్న పదార్థాలను మాత్రమే అందించడంపై క్యాంటీన్ నిర్వాహకులు దృష్టి పెట్టాలని కమిషనర్ సూచించారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించండి

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**



నల్లి, ఇతర కీటకాల ద్వారా సంక్రమించే స్క్రబ్ టైపస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్ లో స్క్రబ్ టైపస్ వ్యాధి నియంత్రణపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ మల్లీశ్వరి డిఎంహెచ్వో వెంకటరమణ రాపిడ్ రెస్పాన్స్ టీం సభ్యులు శ్రీనివాసరావు రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కాకుండా గ్రామ ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. జ్వరం లక్షణాలు కనబడిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించేలా జిల్లా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్క్రబ్ టైఫస్ అని పిలిచే ఈ వ్యాధి చిగ్గర్ అనే చిన్న పురుగు కాటు వల్ల వస్తుందని, ముఖ్యంగా పొలాలు, గడ్డి ప్రదేశాలు, పొదలు, పశువుల కాటిళ్లు వంటి ప్రాంతాల్లో ఈ పురుగులు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని డాక్టర్లు కలెక్టర్ కు నివేదించారు. తెలిపారు. చిగ్గర్ కాటు వేసిన ప్రదేశంలో నల్లని మచ్చ (ఎస్కార్) కనిపించడం ఈ వ్యాధికి ప్రత్యేక లక్షణమన్నారు. 5 రోజులకుపైగా జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, బలహీనత, శ్వాసలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే స్క్రబ్ టైఫస్ అనుమానం కలుగుతుందని, రక్త పరీక్ష ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించవచ్చని తెలిపారు. ఈ వ్యాధి పూర్తిగా నయమయ్యేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్సీసైక్లిన్ లేదా అజిత్రోమైసిన్ వంటివి వైద్యుల పర్యవేక్షణలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. వ్యాధి నివారణలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమైనందున ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకురావాలన్నారు. పొలాలు, గడ్డి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పూర్తిచేతుల చొక్కాలు, పూర్తి ప్యాంట్లు, మూసివున్న బూట్లు ధరించి జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో నేలపై కూర్చోవడం తప్పనిసరి అయితే గుడ్డ లేదా పరుపు ఉపయోగించాలని, ఇళ్ల చుట్టూ గడ్డి, పొదలు తొలగించి శుభ్రతను కాపాడాలన్నారు. అలాగే గ్రామ పరిసరాల్లో మైట్ నివాసాలను తగ్గించేందుకు అవసరమైన చోట కీటకనాశకాలు ఉపయోగించాలని సూచించారు. స్క్రబ్ టైఫస్ వ్యక్తి నుంచి వ్యక్తికి పాకదని, ఇది పూర్తిగా చిగ్గర్ కాటు ద్వారా మాత్రమే వస్తుందని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జ్వరం ఎక్కువ రోజులు కొనసాగితే నిర్లక్ష్యం చేయకుండా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే సంప్రదించి అవసరమైన చికిత్స పొందేలా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.

# పోతిరెడ్డిపాడు - బనకచర్ల కాంప్లెక్స్ అసలు లక్ష్యం దిశగా చర్యలు తీసుకోవాలి



**పల్లె వెలుగు నంద్యాల రూరల్**

రాయలసీమ సాగునీటి అవసరాల కోసం కీలకంగా నిర్మించిన పోతిరెడ్డిపాడు బనకచర్ల కాంప్లెక్స్ అసలు లక్ష్యానికి విరుద్ధంగా నడుస్తున్న నేపథ్యంలో.. దీన్ని సక్రమ దిశగా నడిపించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కి విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు సమితి కార్యవర్గ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ ని కలిసి, బనకచర్ల కాంప్లెక్స్ నుండి కృష్ణాజలాల పంపిణీకి సంబంధించిన సంక్షిప్త నోటును అందజేశారు. ఈ సందర్భంగా బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్ నుండి రాయలసీమకు నీరు అందించాల్సిన వ్యవస్థ పూర్తిగా దారితప్పిన విషయాన్ని సవివరంగా ఆయన కలెక్టర్ కి వివరించారు. కృష్ణా జలాలను రాయలసీమ పంటపొలాలకు అందించాల్సిన ప్రాజెక్టుల నిర్మాణ, నిర్వహణలను అలక్ష్యం చేయడం వల్ల, బనకచర్ల కాంప్లెక్స్ కుందూనదిలోకి జలాలను మళ్లించే వ్యవస్థలుగా మారిపోయిన విషయాన్ని కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి 44,000 క్యూసెక్కులను తీసుకొని 30 రోజుల్లో 120 టిఎంసీల నీటిని రాయలసీమ ప్రాజెక్టులైన ఎస్ఆర్బిసి, తెలుగుగంగ, గాలేరునగరి, మైలవరం, పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల ద్వారా 8 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడానికి అవసరమైన ప్రధాన కాలువలలో ఉన్న అడ్డంకుల తొలగింపు, పంటకాలువల నిర్మాణాలను ప్రాధాన్యతతో చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. రాయలసీమ ప్రాజెక్టులకు సక్రమంగా నీరు అందించడానికి అవసరమైన చర్యలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపిస్తానని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నిట్టూరు సుధాకర్ రావు, సభ్యులు భాస్కర్ రెడ్డి అడ్వకేట్ అసదుల్లా మియా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 69వ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి విజయవంతం



**పోరుమామిళ్ల డిసెంబర్ 6. (పల్లె వెలుగు)**

పోరుమామిళ్ల మండలం అంబేద్కర్ సర్కిల్ నందు ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు కొమ్ముతోటి పౌలు మరియు రాష్ట్ర ప్రచార ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రసాద్ రావు మరియు బద్వేల్ నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ సుధమ్మ రంగసముద్రం సర్పంచ్ రవి ప్రకాశ్ రెడ్డి బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి. జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షులు అలివేర్. అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఉపాధ్యక్షులు మల్లికార్జున. యూత్ అధ్యక్షులు చిన్న. పోరుమామిళ్ల ఎంపీపీ సి భాష మాజీ వైసీపీ రాజశేఖర్ జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ మాల మహానాడు. మండల కార్యదర్శి ప్రవీణ్.సిపిఎం భైరవ ప్రసాద్ . మరియు వారి సిబ్బంది.రాష్ట్ర యూత్ కన్వీనర్ భాష. మరియు ప్రజా సంఘ నాయకులు ఆయా దళిత నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్నంలో అంబేద్కర్ వర్ధంతి ఇంత ఘనంగా జరుగుతుంది అంటే ఇందులో కడప జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతులు గాంచిన పోరుమామిళ్లలో అంబేద్కర్ వర్ధంతి జరపడం చాలా గర్వకారణమని మరియు ఈ కార్యక్రమం నిర్వహించిన రాష్ట్ర ప్రచార ప్రధాన కార్యదర్శి కి ఎన్నో విధాలుగా కృతజ్ఞులే ఉంటామని మరియు రాబోయే ఏప్రిల్ 14 వ తారీకు అంబేద్కర్ జయంతికి అన్ని సంఘాలతో కలిపి భారీగా ఆయన జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని అన్ని సంఘాలతో కలిపి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ తో కలసి సదనంగా అందరం కలిసి ఉంటామని అందరు సమానులే భారత రాజ్యాంగంలో ఉన్నటువంటి రాజ్యాంగనిబట్టి అనుసరించిన ప్రతి ఒక్కరికి నమస్కరిస్తూ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సమితి కమిటీ సభ్యులు నాగ దాసరి శేఖర్. బి కోడూర్ మండల అధ్యక్షులు. చాటకొండ శీను. కృపానందం దళిత సీనియర్ నాయకులు ముత్యాల చన్ రాయుడు. అన్ని వేళలో అన్ని సమయలలో ఆదుకునే వ్యక్తి ఎలాంటి మహానుభావులు ఎంతో మంది పాల్గొని విజయవంతం చేశారు.

# గోల్డ్ మెడల్ సాధించిన శాంతిరామ్ మెడికల్ కళాశాల విద్యార్థి

**పిజి విద్యార్థిని కవిత కు గోల్డ్ మెడల్ బహుకరించిన శాంతిరామ్ యాజమాన్యం..**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా పాణ్యం**




శాంతి రామ్ మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ వారు నంద్యాల లో సైకియాట్రీ విభాగానికి చెందిన ఉత్తమ అవుట్ గోయింగ్ పీజీ విద్యార్థులకు 2024 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం బంగారు పతకం అందించే కార్యక్రమాన్ని సైకియాట్రీ విభాగాధిపతి డా. పి. ఎస్. మూర్తి స్పాన్సర్‌గా ప్రారంభించారు.ఈ 2025 సంవత్సరానికి గాను డా. పి. ఎస్. మూర్తి బెస్ట్ అవుట్ గోయింగ్ పీజీ గోల్డ్ మెడల్ ను సైకియాట్రీ విభాగానికి చెందిన డా. యం.కవితకు ప్రదానం చేశారు. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.జీ.యం అండ్ శాంతిరామ్ గ్రూప్ చైర్మన్ డా. ఎం. శాంతిరాముడు డా. యం.కవితకు బంగారు పతకాన్ని అందించి ఆమెను అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డా. ఎం. మాధవి లత, ప్రిన్సిపల్ డా. వసంత్ ఆర్. చవాన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. యం.రాఘురాం, మేనేజింగ్ డైరెక్టర్ డా. పి. రవిబాబు, మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎం. మధుసూధన్ రెడ్డి, ఆర్.ఎం.ఓ డా. కె. నరేంద్రుడు పాల్గొని డా. యం.కవితను అభినందించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# అనాధ పిల్లలకు అన్నదానం

## జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా రఘురాం జన్మదిన వేడుకలు



పల్లె వెలుగు నంద్యాల రూరల్

శాంతిరాం హాస్పిటల్ డైరెక్టర్ రఘురాం జన్మదిన వేడుకలు ఘనముగా నిర్వహించారు. అనాధ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, నాగరాజు నాయక్, గౌరవ అధ్యక్షుడు నగేష్ నాయక్ రాయలసీమ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి నాయక్, యువజన నాయకులు సురేష్ నాయక్ జిపిఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. శనివారం నంద్యాల పట్టణంలో ఎస్ఆర్బిసి పర్యవర్తన లైఫ్ సెంటర్ నందు అనాధ పిల్లలకు, ఎయిడ్స్ బాధిత పిల్లలకు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం అనాధ పిల్లలతో కలిసి శాంతిరాం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ రఘురాం జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేద ప్రజలకే కాకుండా గిరిజనులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ, దూర ప్రాంతాల నుండి వచ్చే రోగులకు చికిత్స అందిస్తున్న హాస్పిటల్ శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో బెడ్లు దొరకని పరిస్థితుల్లో ఆపద్బాంధవుడిలా ఆదుకోవడమే కాకుండా ప్రాణాలను కాపాడిన గొప్ప వ్యక్తి డైరెక్టర్ రఘురాం గారు అని అన్నారు.తండాల్లో గ్రామాల్లో శాంతిరాం, మెడికల్ హాస్పిటల్ తరపున బస్సు సౌకర్యం కల్పించి నేరుగా రోగులకు హాస్పిటల్కు తీసుకొచ్చి మెరుగైన చికిత్స అందిస్తున్నారాన్నారు. నిరుపేద గిరిజనులకు 30 నుండి 50% రాయితీ కల్పిస్తూ ఆదుకుంటున్నారన్నారు. రఘురాం జన్మదినం సందర్భంగా జిపిఎస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వివిధ సేవా కార్యక్రమాలతో వృద్ధులకు వితంతువులకు, పేద పిల్లలకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య నేతలు, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు రవీంద్ర నాయక్, గౌరవ అధ్యక్షుడు నగేష్ నాయక్, టిడిపి ఎస్టీ సెల్ నాయకులు నాగరాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి నాయక్, యువజన విభాగ ఉపాధ్యక్షులు సురేష్ నాయక్,తదితరులు అనాధ పిల్లలు, ఎయిడ్స్ బాదిత పిల్లలు పాల్గొన్నారు.

# జిల్లా సాధనకై భవిష్యత్ కార్యాచరణ పై చర్చ

## తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మీనాక్షి నాయుడుతో ఆదోని జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం



ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 6

ఆదోని జిల్లా సాధన విషయమై జేఏసి నాయకులు మరియు ఆదోని టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు సమావేశం స్వగృహంలో జరిగింది. ఆదోని జిల్లా సాధన కోసం జరుగుతున్న పోరు,ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు,మంత్రుల ఉపసంఘానికి ఆదోని జిల్లా సాధన గురించి టిడిపి కర్నూలు జిల్లా లోని నియోజకవర్గాల నాయకత్వం ఇవ్వవలసిన నివేదిక గురించి తదితర విషయా లను కూలంకషంగా చర్చించడం జరిగింది. ఎలాగైనా పట్టుదలతో ఆదోని జిల్లా సాధించుకోవటానికి టిడిపి కూటమి నాయకత్వం కృషి చేయాలని జేఏసి నాయకులు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు రఘురామయ్య,నూర్ అహ్మద్, వీరేష్, కోదండ,తిరుమలేష్, కృష్ణ మూర్తి గౌడ్, దస్తగిరి నాయుడు, కుంకనూర్ వీరేష్, షకీల్, గోపాలాచారి పాల్గొన్నారు.

# అంబేద్కర్ పోరాట స్ఫూర్తి తో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాము

## మంచాల రామ కృష్ణా రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కార్యలాయములో నేడు భారత రత్న డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భముగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులతో కేంద్ర ఎన్నికల కమీషనర్ పని తీరు ప్రజాస్వామ్యం పై దాని ప్రభావం అనే అంశం మీద ఒక్కరోజు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధిగా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మంచాల రామ కృష్ణా రెడ్డి హాజరై శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతము భారత దేశంలో ప్రజాస్వామ్యం చాలా క్లిష్ట పరిస్థితిలలో ఉన్నదని దానిని కాపాడుకోవాల్సిన భాద్య త ప్రతి పౌరుడు పైన ఉన్నదని, ప్రతి పౌరుడు తన భాద్యత గా భావించి ప్రజాస్వామ్యమును కాపాడుకొనే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. అందుకే మా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన, వాడ వాడలలో ఈ అంశం పైన అవగాహన కార్యక్రమం లు నిర్వహిస్తు వస్తున్నామని. ప్రజలు రాజ్యాంగం పైన, చట్టాల పైన ఎంతకాలం వరకు అవగాహన పరులు కారో అంతకాలం వరకు ప్రజాస్వామ్యం అమలు జరుగదు అని నమ్మి ప్రజలను, అవగాహన పరుస్తూ, శిక్షణ ఇస్తూ చైతన్య పరుస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు రామ కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీమ్, క్రిస్టియన్ జేఏసీ నాయకులు తెలుగు ఊబాయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నెం జానయ్యమోహన్ బాబు, యేసు రాజ్, ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కరాటే మహబూబ్ బాష, బ్లడ్ డోనర దాదా బాయ్,ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ, జిల్లా కార్యదర్శి రామ చంద్రుడు, సంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ శివ రామి రెడ్డి, మహిళా విభాగపు కోశాధికారి శ్రీమతి నీలుమా, పట్టణ ఉపాధ్యక్షులు నబి రసూల్,బండిఆత్మకూరు మండల కోశాధికారి శివయ్య, సభ్యులు పార్నపల్లె అబ్దుల్ రెహమాన్, మొహమ్మద్ సోహెబ్, వీరా చారి,మద్దిలేటీ తదితరులు పాల్గొన్నారు.

# 104 వాహనాన్ని అడ్డుకున్న మదిరే గ్రామస్తులు

## తమ గ్రామ ప్రజలు గజ్జహల్లి పి హెచ్ సి కి వెళ్లి రావడానికి 30 కిలోమీటర్లు బస్సు సౌకర్యం లేక గరిణీ స్త్రీలు వైద్య పరీక్షల కోసం గజ్జహల్లి వెళ్లి రావడానికి ఇబ్బందులు



ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 6

ఆదోని మండల పరిధిలోని మధిరే గ్రామ ప్రజలు శనివారం 104 వాహనాన్ని అడ్డుకున్నారు.తమ గ్రామ గరిణీ స్త్రీలను 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న గజ్జహల్లి ప్రాథమిక వైద్య కేంద్రానికి తీసుకువెళ్లి వైద్యం చేయించుకోని రావడం ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పెద్ద తుంబలం పీహెచ్సీ, పెద్ద హరివనం పీహెచ్సీ లో వైద్య సేవలు అందించేవారు. ప్రస్తుతం వైద్య సేవల కోసం గజ్జహల్లి గ్రామానికి వెళ్లాలని తెలపడంతో గ్రామ ప్రజలు గజ్జహల్లి 104 వాహనాన్ని అడ్డుకొని ఆదోనిలోనే వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నారాయణ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ముఖేష్ సిపిఐ ఎల్లప్ప గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పదిలో వంద శాతం ఫలితాలు సాధించాలి



మహానంది, పల్లె వెలుగు

పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు క ృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన విద్య, రుచికరమైన భోజనం అందించి వారికి బంగారు భవిష్యత్తు కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైన ఉందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వందరోజుల ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల చదువుపై నిరంతర పర్యవేక్షణ అవసరం అన్నారు. వంద శాతం ఫలితాల సాధన కోసం క ృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య, ప్రధానోపా ధ్యాయురాలు అరుణకుమారి పాల్గొన్నారు.

# మహిళా పోలీసులతో ఎస్సై సమావేశం




దొర్నిపాడు డిసెంబర్ 6 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాల మహిళా పోలీసులతో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై రామిరెడ్డి సమావేశం నిర్వహించారు, ఈ సందర్రేగా ఎస్ఐ మాట్లాడుతూ ,మహిళలు బాలికలపై జరుగుతున్న అన్యాయాలు,వేధింపులు ఘర్షణలు, వంటివి జరిగితే వెంటనే స్టేషన్లో తెలియచేయాలన్నారు, గ్రామాలలో ప్రతిరోజు జరిగే ప్రతి విషయాన్ని సాయంత్రం లోపు స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు ప్రతి ఒక్కరి తో కలిసి మెలసిఉంటూ సమస్యల పరిష్కారానికి క ృషి చేయాలన్నారు గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపపై ద ృష్టి సారించాలన్నారు, ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసులుగా మెలగాలనివారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రంగయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# రాజ్యాంగ రూపకల్పనలో కీలకపాత్ర వహించిన అంబేద్కర్



బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 5 : రాజ్యాంగ రూపకల్పనలో బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ కీలక పాత్ర వహించారని వక్తలు కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని బండి ఆత్మకూరులో శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్రేగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారని కుల నిర్మూల న విషయంలో ప్రముఖ పాత్ర వహించారని పేర్కొన్నారు. రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల కొరకు సమానత్వం హక్కుల వంటి అంశాలపై అంబేద్కర్ క ృషి ఎనలేనిది అన్నారు. బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కొరకు ఆయన జీవితాంతం క ృషి చేశారని కొనియాడారు నవభారత నిర్మాణానికి బాటలు వేసిన అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభివ ృద్ధికి అలుపెరుగని క ృషి చేసిన మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బన్న ఎంఎస్పీ జిల్లా నాయకులు జాలి దశరధుడు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ పి గౌరాధ్యక్షుడు పి పెద్ద వెంకటయ్య జాలి గోపాలు ఎమ్మార్పీఎస్ మండల ప్రచార కార్యదర్శి రామదాసు, నరసింహుడు,బోడెన్న, రాజు నాగేంద్ర,శివ,శంకర్ రాజేష్,చరణ్,అరవింద, పుల్లయ్య, దూదేకుల అహమ్మద్ హుస్సేన్, ఎం ఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భారతదేశంలోని అన్ని జిల్లా కేంద్రాలలో కాన్సర్ వ్యాధి గుర్తింపు, నివారణకు చర్యలు.

**ఆంధ్రప్రదేశ్ లోని వాల్మీకి బోయ కులస్థులను ఎస్. టీ జాబితాలో చేర్చాలని రెండు ప్రయివేట్ బిల్లులు లోక్ సభలో పెట్టిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రవేశపెట్టిన ప్రవేటు బిల్లుకు లోక్ సభ స్పీకర్ అనుమతి.**



పల్లె వెలుగు న్యూఢిల్లీ.

సెంట్రల్ ఇన్ ట్యూట్ ఆఫ్ కాన్సర్ డీటేక్షన్ అండ్ ప్రీవెన్షన్ స్థాపన కోసం శనివారం లోక్ సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రవేటు బిల్లును ప్రవేశపెట్టడానికి లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను అనుమతి కోరగా అనుమతి లభించింది. ఈ సందర్భంగా లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాలలో జిల్లా కేంద్రంతో పాటు భారతదేశం అంతటా ఉన్న అన్ని జిల్లాల్లో కేంద్రాలతో క్యాన్సర్ గుర్తించడం, నిరోధించడం, క్యాన్సర్ ను ముందుగానే గుర్తించడం గురించి అవగాహన కల్పించడానికి, క్యాన్సర్ స్క్రీనింగ్, గుర్తింపు, నివారణను సరసమైన నిర్ణయం తీసుకురావడానికి వాటికి సంబంధించిన విషయాల కోసం అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగలుగా వాల్మీకి బోయలను చేర్చడానికి, దానితో అనుసంధానించబడిన విషయాల కోసం రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టడానికి తాను అనుమతి కోరుతున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను కోరారు.
లోక్ సభ స్పీకర్ అనుమతి ఇస్తూ అనుకూలంగా వచ్చిన సభ్యులు వ్యతిరేకత వ్యక్తం చేయని సభ్యులు నా అభిప్రాయం ప్రకారం, అవును అనే దానికి అనుకూలంగా నిర్ణయం తీసుకోబడిందని లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా అవును అనే దానికి అనుకూలంగా, అనుమతి ఇవ్వబడిందని ప్రకటించారు.

## అసత్యపు ఆరోపణలు మానుకోండి. సిపిఐ.

**స్వాతంత్ర సమరయోధులు ఆర్యవైశ్య ప్రముఖులు కుటుంబానికి అండగా ఉంటే మాపై నిందలా ? సిపిఐ.**

**ఆర్యవైశ్యులు తాళ్లపల్లె వీరయ్య కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటాం చేతనైతే మీరు రండి . సిపిఐ.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



భూ కబ్జా దారుడు ఆర్యవైశ్య కుటుంబానికి అన్యాయం చేస్తున్న బిల్డర్ పబ్బతి వేణు అరాచకాలకు దౌర్జన్యాలకు ఎదు రొడ్డి స్వాతంత్ర సమరయోధుడు ఆర్య వైశ్యులు తాళ్లపల్లి వీరయ్య కుటుంబానికి అండగా ఉంటే అసత్యపు ఆరోపణలు చేస్తూ సిపిఐ పార్టీని నిందించడం తగదని అన్నారు . మీకు చిత్తశుద్ధి ఉంటే ఆర్యవైశ్యులు తాళ్లపల్లి వీరయ్య వారసుల కుటుంబానికి అండగా నిలబడాలని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి.డి శ్రీనివాసులు. తెలిపారు. పట్టణంలో గత కొద్ది రోజులుగా స్వాతంత్ర సమరయోధుడు తాళ్లపల్లి వీరయ్య కుటుంబానికి చెందిన ఆస్తిని ఫోర్జరీ సంతకాలతో తప్పుడు ధ్రువపత్రాలను సృష్టించుకుని బిల్డర్ పబ్బతి వేణు కోర్టులో ఉన్న న్యాయస్థానా తీర్పును ధిక్కరించి రాజకీయ పలుకుబడితో ఐదంతస్తుల భవనాన్ని నిర్మించడం నంద్యాలలోని బిజెపి నాయకులకు ఆర్యవైశ్యులకు తెలియదా అని ప్రశ్నించారు. నంద్యాల పట్టణంలో ఆర్యవైశ్యులపై దాడులు జరిగిన స్పందించి అండగా ఉండే పార్టీ సిపిఐ పార్టీ దేనిని దేశవ్యాప్తంగా అత్యధికంగా చందాలు స్వీకరించిన పార్టీ బిజెపి పార్టీ దేనిని ప్రజా పోరాటాలకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీలుగా ఎర్రజెండాలు ముందుంటాయని ఆ ఉద్యమాల నిర్వహణకు ప్రజల నుండి చందాల రూపంలో స్వీకరించి పోరాటాల దిశలోనే ఉంటాయని, అంత మాత్రాన అపహాస్యంగా మాట్లాడడం తగదని అన్నారు . మీకు చేతనైతే స్వాతంత్ర సమరయోధులు తాళ్లపల్లె వీరయ్య కుటుంబానికి న్యాయం చేయాలని పై నాయకులు తెలిపారు.

## కొలిమిగుడ్ల గ్రామంలో వీధి లైట్లు ఏర్పాటు

**మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం**



కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్:- కొలిమిగుండ్ల మండలం, కొలిమిగుడ్ల గ్రామంలోని లక్ష్మీ నగర్ కాలనీలో ప్రజలకు రాకపోకలు సురక్షితంగా ఉండేందుకు వీధి స్తంభాలపై కొత్త వీధి లైట్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కోలకుంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మంద విజయం పాల్గొని ప్రజలకు అవసరమైన ప్రజావసరాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని తెలిపారు. అలాగే కొలిమిగుండ్ల గ్రామ సర్పంచ్ జినుగు శివరాముడు ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి, వేగంగా పరిష్కరిస్తున్న ప్రయత్నంలో భాగంగా వీధి లైట్లను బిగించడం చేపట్టినట్లు పేర్కొన్నారు. లక్ష్మీ నగర్ వాసులు ఈ పనిని కొనియాడుతూ, రాత్రి సమయంలో చీకటి కారణంగా ఎదురవుతున్న సమస్యలు వీధిలైట్లతో తగ్గనున్నా యని తెలిపారు. గ్రామ పెద్దలు, మహిళలు, స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జి ఎస్ ఆర్ హాస్పిటల్ నందు ఉచితముగా బిఎండి శిబిరాన్ని ప్రారంభించిన ఆర్తో డాక్టర్ మహమ్మద్ రఫీ .





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని జీఎస్ఆర్ హాస్పిటల్, నంద్యాలలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఉచిత బిఎండి (ఎముకల సాంద్రత) శిబిరాన్ని ఈ రోజు ఘనంగా ప్రారంభించారు.
ఈ శిబిరాన్ని ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డా. మధుసూదన్ రెడ్డి ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డా. శ్రీనివాసులు లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ న్యూరో సైకియాట్రిస్ట్ డా. అరీఫా బాను ముఖ్యఅతిథిగా పాల్గొనారు .ఈ కార్యక్రమాన్ని ఐఎంఏ నంద్యాల కార్యదర్శి మరియు ప్రసిద్ధ ఆర్థోపీడిక్ శస్త్ర చికిత్స నిపుణుడు డా. మొహమ్మద్ రఫీ స్వయంగా సమన్వయం చేసి నిర్వహిస్తున్నారు.

**శిబిరం ముఖ్యాంశాలు**

సాధారణంగా రూ. 2,000/- వ్యయం అయ్యే బిఎండి పరీక్షను పూర్తిగా ఉచితంగా ప్రజలకు అందిస్తున్నారు.
మొదటి రోజే 200 మంది ప్రజలు పరీక్ష చేయించుకున్నారు. మరెంతో మంది రానున్న రోజు పరీక్ష చేయించుకునేందుకు నమోదు చేసుకుంటున్నారు.
ఎందుకు బిఎండి పరీక్ష అవసరం?
ఈ సందర్భంగా డా. మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ
"బిఎండి పరీక్ష ఎముకల దృఢత, సాంద్రత, పొరాసిటీ గురించి స్పష్టమైన సమాచారాన్ని ఇస్తుంది. ఎముకలు బలహీనమవుతున్న ప్రారంభ దశలోనే మనం గుర్తించి తగిన చికిత్స ప్రారంభిస్తే భవిష్యత్తులో వచ్చే శారీరక (%జూష్ట్రఎంఅశ్రీశీస్త్రఅఘ్శ్రీ%) మరియు వ్యాధిజనిత (%జూఫ్ష్ట్రశ్రీశీస్త్రఅఘ్శ్రీ%) ఫ్రాక్చర్లను తప్పించుకోవచ్చు అని తెలిపారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించేందుకు ఈ పరీక్ష చాలా ముఖ్యమైనదని తెలిపారు.
అలాగే ప్రజల ఆరోగ్య కోసమే ఈ శిబిరాన్ని పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని, భవిష్యత్‌లో కూడా ఇలాంటి మరెన్నో సామాజిక ప్రయోజనకారక శిబిరాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు ఆర్తో డాక్టర్ మహమ్మద్ రఫీ తెలిపారు.

# ప్రత్యేక విద్యుత్ అదాలత్‌లో ఫిర్యాదు

## గతంలో లేని రూల్స్ ఇప్పుడేనా ,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 6



మండలంలోని పూలచింత గ్రామానికి చెందిన రవీంద్రారెడ్డి అనే రైతు పొలంలో బోర్లు వేసుకోవాలని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కొరకు అప్లై చేయగా విద్యుత్ శాఖ వారు ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేశారు. ట్రాన్స్ ఫార్మర్ అప్లై చేసేటప్పుడు దాదాపుగా 35వేల రూపాయలు ట్రాన్స్ఫార్మర్ మంజూరు కొరకు కట్టడం జరిగింది. తర్వాత కొన్ని కారణాల వలన ఆ ట్రాన్స్ ఫార్మర్ ను తీసుకు వెళ్లలేదు అప్పుడు నందవరం మండలం విద్యుత్ శాఖ ఏఈ ఫోన్ చేసి మీరు ట్రాన్స్ ఫార్మర్ తీసుకెళ్తారా మీరు రాకపోతే క్యాన్సల్ చేస్తాము అనగా వెళ్లి విద్యుత్ శాఖ ఏఈ ని కలవడం జరిగింది అప్పుడు ఆయన మీకు అవసరం లేకపోతే క్యాన్సల్ చేద్దాము మీరు కట్టిన డిపాజిట్ అమౌంటు తిరిగి వస్తుంది అని చెప్పడం జరిగింది అప్పుడు ఆ రైతు సర్ మాకు కూడా పొలం దగ్గర వాటర్ సరిగా లేవు క్యాన్సిలేషన్ చేయండి అని ఒక లెటర్ రాసి ఇవ్వడం జరిగింది మేము మెటీరియల్ ట్రాన్స్ఫార్మర్ రిటర్న్ చేసి మీకు తొందర్లోనే రిఫండ్ చేస్తాము అని చెప్పడం జరిగింది దాదాపు 8 నెలల తరువాత ఇప్పుడు మీకు అమౌంట్ తిరిగి రాదు మా పై వాళ్లు ఒప్పుకోవడం లేదు అంటున్నారు. ఇన్ని సంవత్సరాలు వచ్చిన రిఫండ్ అమౌంట్ యిప్పుడు ఎందుకు రావడం లేదు. రైతులకు మేలు చేస్తాము అనే ప్రభుత్వాలు కానీ సంస్థలు గాని రైతులు కట్టిన డిపాజిట్ డబ్బులు కూడా తిరిగి ఇవ్వని వ్యవస్థలను ఎలా చూడాలి ఇలాగైతే రైతులు బాగుపడతారా గతంలో ఉన్న రిఫండ్ ప్రాసెస్ ఇప్పుడు ఎందుకు తీసివేసినట్లు కాబట్టి గతంలో ఉన్న రిఫండ్ ప్రాసెస్ ను కొనసాగించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై విద్యుత్ శాఖలో నిర్వహించిన ప్రత్యేక విద్యుత్ అదాలత్ లో ఫిర్యాదు చేశారు

# గణపురంలో జోరుగా సాగుతున్న కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం





**కటుకూరి రాధిక శ్రీనివాస్ వెనుకనే మేముంటాం అంటున్న గ్రామ ప్రజలు**

**ప్రచారంలో చురుకుగా పాల్గొంటున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు**

భూపాలపల్లి డిసెంబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:

గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కటుకూరి రాధిక శ్రీనివాస్ లను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని నాయకులు కార్యకర్తలు కోరారు. అనంతరం రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీర్చడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటానని ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందజేస్తానని ప్రజలకు సర్పంచ్ బాధ్యతను వహిస్తానని ప్రజలు తమ అమూల్యమైన ఓటును తన బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.







# నంద్యాల ఆర్టీవో కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు ఘన నివాళి.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని నంద్యాల ఆర్టీవో జిల్లా కార్యాలయంలో శనివారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఒక నిమిషం మౌనం పాటించి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ చేసిన కృషికి గుర్తింపుగా ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి సైతం ఆయన్ను "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించాయని తెలిపారు. అలాగే డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు పాటుపడిన కృషిని స్మరిస్తూ, కులాల మతాల మధ్య విభేదాలు లేకుండా మనమంతా ఒకటే ప్రజలంతా ఒకటే అని చాటి చెప్పిన మహనీయుని గురించి తలుచుకుంటూ ఆయన రచించిన రాజ్యాంగం వలన ఈరోజు మనమంతా జీవిస్తున్నామన్నారు. భారతదేశంలోని ప్రజలందరూ ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నారంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన అని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

### కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్





**భూపాలపల్లి డిసెంబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:**

రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ శుక్రవారం మొగుళ్లపల్లి మండలంలోని మొగుళ్లపల్లి, ఇస్సిపేట, రంగాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అందుతున్న సౌకర్యాలు, తూకపు యంత్రాల పని తీరు, తేమ శాతం కొలిచే పరికరాల పనితీరు, ధాన్యం రవాణా ఏర్పాట్లు వంటి అంశాలను పరిశీలించారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరగాలని సంబంధిత అధికారులకు సూచించారు.రైతుల నుండి నేరుగా ధాన్యం స్వీకరణ, చెల్లింపుల ప్రక్రియ వేగవంతం, రద్దీ నివారణ, కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తేమ శాతం కారణంగా కొనుగోలులో ఆలస్యం కాకుండా రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని అధికారులులకు సూచించారు. ధాన్యం కొనుగోలు వ్యవస్థ పూర్తిగా రైతులకు అనుకూలంగా, ఎలాంటి ఇబ్బందులు రాకుండా సాగాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక,నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలి





### ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్

**భూపాలపల్లి డిసెంబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:**

పారదర్శక,నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం గణపురం మండలంలోని రైతు వేదికలో ప్రిసైడింగ్ అధికారులు, స్టేజి 2 అధికారులకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహణలో ఏమైనా సందేహాలుంటే సిబ్బంది శిక్షణా తరగతుల్లో నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఎన్నికలు నిర్వహణలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి చిన్న పొరపాటుకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. 10 వ తేదీన పోలింగ్ మెటీరియల్ తీసుకున్న తదుపరి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు అదేరోజు చేరుకుని 11వ తేదీన పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్ధతిలో జరుగుతుందని, బయటికి కనిపించకుండా కంపార్ట్ మెంట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 11వ తేదీన ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించాల్సి ఉంటుందని ముందుగానే అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ ప్రారంబానికి ముందు ముగిసిన తదుపరి ఏజెంట్లు సంతకాలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ వంటి గంట వరకు ముగుస్తుందని అప్పటికే ఓటర్లు పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగానికి వేచి ఉన్నట్టయితే క్యూ లైన్ వెనుక నుండి ముందు వరకు సీరియల్ నంబర్ల స్లిప్పులు జారీ చేయాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తదుపరి 2 గంటలకు ఓట్లు లెక్కింపు ప్రారంభం కావాలని అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డా కుమారస్వామి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, మాస్టర్ ట్రైనర్లు ఎస్ శ్రీధర్, బి.రఘునాధ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్‌ను బలోపేతం చేయాలి

### జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు రాజకుమారి గణియా.





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో రక్త కొరత రాకుండా రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కమిటీ సభ్యులను సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కమిటీ నూతన సమావేశం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ (కేసీ కెనాల్ కాంపౌండ్) లో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు రాజకుమారి గణియా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో రక్త కొరత రాకుండా రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు ఎక్కువ సంఖ్యలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో జూనియర్ రెడ్ క్రాస్ (జి ఆర్ సి) యూనిట్లను, ప్రతి కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ (వై ఆర్ సి) బృందాలను ఏర్పాటు చేసి దాదాపు లక్ష మంది విద్యార్థులను రెడ్ క్రాస్ సభ్యులుగా నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై శిక్షణ ఇచ్చి రెడ్ క్రాస్ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో విపత్కర పరిస్థితుల్లో సేవలందించేందుకు రెడ్ క్రాస్ వాలంటీర్ సైన్యాన్ని సిద్ధం చేయాలని, వైద్యుల సహకారంతో చెంచు గిరిజన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రెడ్ క్రాస్ సభ్యత్వాలను విస్తృతంగా పెంచాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. ఈ సమావేశంలో చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ డాక్టర్ మమతా రెడ్డి, కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిషితా రెడ్డి, డాక్టర్ అరుణకుమారి, ఉస్మాన్ భాషా, పేరు సోముల నరసింహమూర్తి, తెలకపల్లి రాధాకృష్ణ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# 63వ హోం గార్డ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహణ





### సేవలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి సన్మానాలు

**భూపాలపల్లి డిసెంబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:**

జయశంకర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో 63వ హోం గార్డ్ రైజింగ్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ హోం గార్డుల సేవలను ప్రశంసిస్తూ ప్రత్యేక సందేశాన్ని అందించారు.ఎస్పీ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో మొత్తం 104 మంది హోం గార్డులు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు బలమైన అండగా నిలుస్తున్నారు. మన దేశంలో 1946లో బాంబేలో ఏర్పాటు చేసిన హోం గార్డ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. అత్యవసర పరిస్థితులలో స్పందన, బందోబస్తు విధులు, ప్రజా రక్షణ చర్యల్లో హోం గార్డుల సేవలు అమూల్యం" అని

పేర్కొన్నారు.తనిఖీలు, చట్టం%–%సరళి నిర్వహణ, బందోబస్తు విధుల్లో ప్రతిభ కనబరిచిన 10 మంది హోం గార్డులను ఎస్పీ ప్రశంసపత్రాలతో అభినందించారు.అలాగే, ఇటీవల మరణించిన హోం గార్డ్ శ్రీ శంకర్ కుటుంబానికి ?15,000/- రూపాయల చెక్కును అందజేశారు. వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వాలీబాల్ మరియు ఇతర క్రీడా పోటీల్లో విజయం సాధించిన సిబ్బందికి ట్రోఫీలు, బహుమతులు ప్రదానం చేశారు. క్రీడా కార్యక్రమాలు హోం గార్డులలో శారీరక సామర్థ్యం %ఁ% మానసిక ఉల్లాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు.వేడుకల్లో జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, డిఎస్పీ సూర్యనారాయణ, సిఐ నరేష్ కుమార్, అడ్మిన్ ఆర్ఐ రత్నం, వెల్ఫేర్ %ఁ% హోం గార్డ్స్ ఆర్ఐ పూర్ణచందర్, ఆపరేషన్ ఆర్ఐ కాశీరాం, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాల యాదిరెడ్డి, హోం గార్డ్ సిబ్బంది మరియు ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



# న్యాయం కోసం నిరాహార దీక్షలు – ఒంటిమిట్టలో జేఏసీ ఉద్యమ సమరం





**ఒంటిమిట్ట పోరాటానికి నాంది – రామాలయం సాక్షిగా దీక్షలు కడపలోనే ఒంటిమిట్టను కొనసాగించాలి, లేదా రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలి – జేఏసీ స్పష్టం**

**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి డిసెంబరు 6:**
ఒంటిమిట్టను కడప జిల్లా నుంచి తొలగించి అన్నమయ్య జిల్లాలో కలపడం ఒంటిమిట్ట ప్రజల జీవితాలతో ఆడుకోవడమేనని ప్రజలు తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాభిప్రాయాన్ని లెక్కచేయకుండా, కేవలం కాగితాలపై తీసుకున్న ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఒంటిమిట్ట జేఏసీ ఆధ్వర్యంలో శ్రీ కోదండరామస్వామి ఆలయం వెనుకవైపున రిలే నిరాహార దీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ దీక్షలో మొదటి రోజుఒంటిమిట్ట చెరువు సంఘం అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి, ఉపాధ్యక్షుడు కట్ట యానాదయ్య, లక్ష్మీ నరసయ్య, సామ్రాట్ సుబ్బారెడ్డి, చంద్రపాల్, సాంబయ్య తదితరులు ముందుండి నాయకత్వం వహించారు.ఒంటిమిట్ట ప్రస్తుతం కడప జిల్లాలో కొనసాగుతున్నా, దానిని తీసుకెళ్లి అన్నమయ్య జిల్లాలో కలపడం వల్ల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా హెడ్‌క్వార్టర్ రాయచోటి కాగా, ఒంటిమిట్ట నుంచి అక్కడికి 80 కిలోమీటర్లకు పైగా దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల విద్యార్థులు సర్టిఫికెట్లు, పరీక్షల పనులు, స్కాలర్‌షిప్ నిర్ధారణలకు తిరగాల్సి వస్తుండగా, ఉద్యోగులు ధ్రువపత్రాలు, కార్యాలయ పనుల కోసం రోజులు వృథా చేసుకోవాల్సి వస్తోంది. రైతులు భూ వివాదాలు, పంట బీమా, నష్టపరిహారాలు, పథకాల కోసం పడే కష్టాలు వర్ణనాతీతమని, వృద్ధులు, మహిళలు, పేద ప్రజలకు ఈ ప్రయాణ భారం తట్టుకోలేనిదిగా మారుతుందని తెలిపారు.“ఇది పరిపాలనా మార్పు కాదు%ఔ% ఇది ప్రజల జీవితాల పైన కొడుతున్న గట్టి దెబ్బ” అని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. “వందల ఏళ్ల చరిత్ర, పరమ పవిత్రత కలిగిన ఒంటిమిట్టను ఇలా పక్కకు నెట్టడం అంటే ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించడమే. మా ప్రాంతానికి ఎలాంటి సదుపాయాలు తీసుకురాకుండా, దూరమైన రాయచోటికి తిప్పడం అంటే అభివృద్ధి కాదు%ఔ% వెనుకంజ” అని మండిపడ్డారు.“ఒంటిమిట్టను మళ్లీ కడప జిల్లాలోనే కొనసాగించాలి. ఒకవేళ అన్నమయ్య జిల్లాలోనే ఉంచాలనుకుంటే, ప్రజలకు దగ్గరగా ఉండే రాజంపేటను జిల్లా కేంద్రంగా మార్చాలి. అంతే తప్ప రాయచోటి కేంద్రంగా కొనసాగితే మా మండలం అన్ని రంగాల్లో పూర్తిగా అణగారిపోతుంది” అని తేల్చిచెప్పారు. కోదండరామస్వామి తమకు అండగా ఉన్నారని, న్యాయం జరిగే వరకు రిలే నిరాహార దీక్షలు ఆగవని, అవసరమైతే ఆమరణ దీక్షలకు సిద్ధమని హెచ్చరించారు. ఇది కేవలం నిరసన కాకుండా, ఒంటిమిట్ట భవిష్యత్తును కాపాడుకునే ఆత్మగౌరవ ఉద్యమంగా మారుతోందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.
ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఒంటిమిట్ట ప్రజల వేదనను అర్థం చేసుకుని, వెంటనే జిల్లా నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని, లేదంటే జాక్ కి పూర్తి రూపాన్ని తీసుకొచ్చి ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు.
ఉద్యమానికి సంఘీభావం రిలే నిరాహార దీక్ష స్థలికి వెళ్లి మోదుగుల పెంచలయ్య, గజ్జల నరసింహారెడ్డి, అడ్వకేట్ రామదాసు,మావిళ్ళ ఈశ్వరయ్య, ఎస్వి రమణ,బొబ్బిలి రాయుడు, భాను ప్రకాష్ రాజు, దున్నూతల రఘురాం రెడ్డి, నంద్యాల వెంకటేశు, సుబ్బరాయుడు, శెట్టిపల్లి నరసింహులు, రోశయ్య, బాల మునయ్య,మామిళ్ల కిట్టయ్య, తదితరులు మద్దతు తెలిపారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం!

**ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ నాగరాజు**

**హొళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 06**



అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధన కోసం విద్యార్థిని విద్యార్థులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ నాగరాజు సూచించారు. శనివారం స్థానిక సీజనల్ హాస్టల్ లో 70వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు అంతకు ముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందరివాడు యావత్ ప్రపంచం గుర్తించిన మహానేత అన్నారు ఎన్నో కష్టాలను ఎదుర్కొని స్వయంకృషితో అత్యున్నత పదవులను అధిష్టించిన మహా పురుషుడు మహామనిషి కార్యసిద్ధి పట్టుదల ముందుకెళ్లడమే ఆయనకు తెలుసు 1947లో స్వతంత్రం వస్తే రెండేళ్లలో భారత రాజ్యాంగాన్ని రచించి భారత ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా కృషిచేసిన ఘనత ఆయనదే అని అన్నారు ఇలాంటి వ్యక్తి మన భారతదేశంలో పుట్టడం మనమందరం గర్వించదగ్గ విషయం అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఏప్రిల్ 14 1891 సంవత్సరమున జన్మించారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు సోహెబ్ దుర్గయ్య సిబ్బంది తదితరులు. పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

**భూపాలపల్లి డిసెంబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:**



గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి 69 వ వర్ధంతి వేడుకలు ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు యువత విద్యార్థులతో కలిసి వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జై భీమ్ నినాదాలతో అంబేద్కర్ రాజ్యాంగం రాసి భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా తీసుకునే విధంగా రాశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ వ్యవసాయ శాఖ మార్కెటింగ్ డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ మాజీ ఎంపిటిసి మోటాపోతుల శివశంకర్ బోట్లపాటి నాగేశ్వరరావు,సాధన రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరుముల్ల ఎల్ల స్వామి మండల నాయకులు దూడపాక దుర్గయ్య చిలువేరు దయాకర్ దూడపాక పున్నం మూల రఘు దూడపాక అఖిల్,ప్రభాకర్,జన్న ప్రశాంత్,తిరుపతి,భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్ల ఎఐటీయూసీ మండల మహాసభను విజయవంతం చేయాలని పిలుపు




**కొలిమిగుండ్ల మండలం:**
ఎఐటీయూసీ యూనియన్ కొలిమిగుండ్ల మండల ప్రెసిడెంట్ మహేష్ మాట్లాడుతూ ఏఐటీయూసీ మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 11న జరగబోయే ఎఐటీయూసీ మండల మహాసభను ఘనవిజయం చేయాలని కొలిమిగుండ్ల మండల ప్రెసిడెంట్ మహేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులతో సమావేశం నిర్వహించి మహాసభకు సంబంధించిన ఏర్పాట్లు, కార్మికుల సమస్యలు, హక్కుల సాధన గురించి చర్చించారు.
మండల ప్రెసిడెంట్ మహేష్ మాట్లాడుతూ
“కార్మికుల శ్రమ పట్ల గౌరవం, భద్రత, న్యాయమైన వేతనాలు వంటి అంశాలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తున్న ఎఐటీయూసీ యూనియన్‌ను మరింత బలపరచడం అవసరం. అందుకే ప్రతి ఆటో కార్మికుడు, శ్రామిక సంఘ సభ్యుడు అనుచరులు డిసెంబర్ 11 మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలి” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ చంటి, శ్రీరంగ, కంబగిరి, కిషోర్, భూపాల్, సురేష్, కంబయ్య, రాజు, ప్రవీణ్, జయరాముడు, సుబ్రహ్మణ్యం ఆచారి, పలువురు ఆటో సోదరులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కొలిమింగుడ్లలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69 వర్ధంతి జరిపిన ఎంఎస్ఎస్ నాయకులు.

**కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్:-**



కొలిమిగుండ్ల మండలం ఇటిక్యాల గ్రామంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతిని ఏపీ ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాదిగ నాగేంద్ర మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్. కంబగిరి స్వామి మాదిగ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిది బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై అందరికీ స్వేచ్ఛ సమానత్వం ఉండాలని భారత రాజ్యాంగాన్ని రూపొందించారని ప్రపంచ మేధావి అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కొద్దిసేపు మౌనం పాటించి ఆయనకు ఘన నివాళి అర్పించారు కార్యక్రమంలో ఎంఎస్ఎస్ అధ్యక్షులు మంగలి కంబగిరి స్వామి ఎంఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చంటి బనగానపల్లె నియోజకవర్గం యువ నాయకులు ఎం .నాగరాజు శివ, పాల్గొన్నారు.

## డిమాండ్ల సాధనకై ఉద్యమిస్తాం

**ఏఐటీయూసీ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్**

**ఆళ్లగడ్డ (చాగలమర్రి) డిసెంబర్ 6 పల్లె వెలుగు**



అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించక పోతే దశల వారి ఉద్యమాలు చేపడతామని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, చంద్రకళ, జనరల్ సెక్రటరీ జులేఖ, జిల్లా సెక్రటరీ సుంకయ్య, సీతా మహాలక్ష్మి లు డిమాండ్ చేశారు. శనివారం 9 డిమాండ్లతో కూడిన మెమొరండం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం 2 వేలు, హెల్పర్స్ ప్రమోషన్లలో నిర్దిష్టమైన గైడెన్స్ ఇవ్వాలన్నారు. అన్ని యాప్ లు ఒక్క యాప్ గా చేసి, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆయిల్ కందిపప్పు సరఫరా చేయాలన్నారు. ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇవ్వాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకంలో అర్హత కల్పించాలన్నారు. ఐదు సంవత్సరాల పిల్లలు అంగన్వాడీల కేంద్రంలో ఉండాలన్నారు. సాయంత్రం సమయంలో పిల్లలకు స్నాక్స్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే దశల వారి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.



## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు...

**- ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు...**
**- జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంచోది ఆదాము ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ...**
**- కార్యక్రమంలో పాల్గొన్న జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సభ్యులు...**

**( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం డిసెంబర్ 06 :-**
కర్నూలు జిల్లా మండల కేంద్రమైన పెద్దకడబూరు లో జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంచోది ఆదాము ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దకడుబూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నందు జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంచోది ఆదాము అంబేద్కర్ మరియు మండల ఉపాధ్యక్షులు బుజ్జప్ప లు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ నేతలు మాట్లాడుతూ మహా మేధావి ప్రపంచ జ్ఞాని న్యాయ కోవిదుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో కష్టాలు పడి డిగ్రీలు, పీజీలు పూర్తిచేసి భారతదేశంలో రాజ్యాంగం నిర్మించడం జరిగిందని అన్నారు. ఆయన పడిన అవమానాలు, అంటరానితనం ఆయనను బడిలో, గుడిలోకి రానీయకుండా ఉండిన వదలలేదు ఇకముందు ఈ దేశంలో నాలాంటి అవమానం నా జాతి బిడ్డలకు జరగకూడదని ఎన్నో పోరాటాలు చేసి ఆయన జ్ఞానముతో ఈరోజు మనం ఇలా ఉండడానికి మన మహనీయుడు న్యాయక్రోవిధుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భిక్ష అని సగర్వంగా వారు చెప్పారు. ఈ కార్యక్రమానికి జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడుమూరు మండల సంగ సభ్యులు ప్రభాకర్, సీమొన్, నవీన్, అనొక్, పవణ్, లోకోష్, అనీల్ , సంసొన్ మండల నాయకులు యోహన్, అదాము, అంజి, బాలరాజు, మధు మరియు తదితరులు పాల్గొన్నారు...





## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘన నివాళులు

**69 వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి ఘన నివాళులర్పించిన జయ మనోజ్ రెడ్డి.**

ఆదోని అర్బన్ పల్లె వెలుగు డిసెంబర్ 6

ఈరోజు ఆదోని పట్టణంలో వైఎస్ఆర్సిపి యువనేత జయ మనోజ్ రెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జయ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అహం మేధావి, ప్రపంచ జ్ఞాని, న్యాయ కోవిదుడు ఎన్నో కష్టాలు పడి డిగ్రీలు ఫీజులు పూర్తిచేసి భారతదేశంలో రాజ్యాంగం నిర్మించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దేవా, శ్రీలక్ష్మి తాయన్న లు మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే సామాన్యులు నేడు అభివృద్ధి చెందగలుగుతున్నారని పేర్కొన్నారు. తిరిగి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందుతాయని వారు ఆకాంక్షించారు.

## ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి(డి హెచ్ పి ఎస్)

బద్వేల్ డిసెంబర్ 6 (పల్లె వెలుగు)



శనివారం దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నాగదాసరి ఇమ్మానుయేలు, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, బద్వేల్ పట్టణ కార్యదర్శి బాల ఓబయ్య లు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయం సమాన హక్కులు విద్య అభివృద్ధి స్వేచ్ఛ సమానత్వం వంటి సమాజానికి అందించాలని మహిళలకు కార్మికులకు పేద బడుగు బలహీన వర్గాల కోసం సమాజ పురోగతికి మూల స్తంభంగా నిలచిన గొప్ప మహెూన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు కొని యాడారు. అలాగే భారత రాజ్యాంగాన్ని సవరణ పేరుతో నేడు పాలక ప్రభుత్వాలైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడిచే విధంగా సవరణ పేరుతో చేస్తున్న తీరు మార్చు కొని మహిళల కోసం చట్టాల కోసం కార్మికుల కోసం పనిచేయాలని లేనిపక్షంలో జరగ బోవు రోజుల్లో పాలకులకు పుట్టగతులు ఉండవని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి పడిగా వెంకటరమణనాయకులు ప్రసాద్ పెంచలయ్య కృప వెంకటయ్య లచ్చమ్మ విజయరాజు ఏసన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 6

నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో టీడీపీ అధ్యక్షులు డబ్బా ఈరన్న ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సదర్భంగా నీవాళ్లు అర్పించారు బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి ప్రతి పేద వాడికి సమానహక్కులు కల్పించిన వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి విద్య అధించిన . అంటరాని తనని రూపు మాపిన వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ .ఓటు హక్కును అందరికి ఆ యుదముగా తెచ్చిన ఘనత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్. అంబేద్కర్ అశ్యాలను ప్రతి ఒక్కరూ కూడా తెలుసు కోవాలని భారత్ రాజ్యాంగం గురించి అంబేద్కర్ రాశారు అని గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న అన్నారు . ఈ కార్యక్రమంలో అశోకు పురుషోత్తం డీలర్ దుబ్బన్న కె, ఈరన్న, లక్ష్మన్న, మాన్దొడ్డి ఈరన్న , పేట రాము, లాజర్, తదితరులు పాల్గొన్నారు

## గౌరవ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోనే మొదటిసారిగా గ్రామ స్థాయి కమిటీ ఏర్పాటు





కలస్పాడు డిసెంబర్ 6( పల్లె వెలుగు)

సమావేశాన్ని కలసపాడు మండలం తెల్లపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు వజ్ర భాస్కర్ రెడ్డిఎమ్మెల్సీ డి.సి. గోవింద రెడ్డి ఎమ్మెల్యే డా. దాసరి సుధ మేడం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ పార్టీని పటిష్టం చేయడానికి గ్రామ స్థాయి నుంచే కమిటీల రూపంలో బలోపేతం చేయాలని పార్టీ అధ్యక్షుడు నిర్ణయించారని, ఈ కమిటీ నిర్మాణ ప్రక్రియను రాష్ట్రంలో తొలిసారిగా కడప పార్లమెంట్‌లో బద్వేలు నియోజకవర్గంలో ప్రారంభించడం గర్వకారణమని తెలిపారు. ఏర్పాటు చేసే కమిటీలు రాష్ట్రానికి రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షిస్తూ, ఈ నెల 15వ తేదీలోపు అన్ని కమిటీలను ప్రకటించాలని ఆదేశించినట్లు గుర్తుచేశారు. ప్రతి గ్రామంలో పార్టీకి అభిమానులు, చురుకైన కార్యకర్తలను గుర్తించి కమిటీల్లో చేర్చాలని సూచించారు. కమిటీల్లో ఉండే కార్యకర్తల డేటా నేరుగా జగనన్న డాష్‌బోర్డ్‌కి లింక్ అవుతుందని, సంక్రాంతికల్లా వారికి పార్టీ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా పార్టీ అండగా ఉంటుందని ధైర్యం ఇచ్చారు. తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసే వరకు అవిశ్రాంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జగనన్న 2.0లో కార్యకర్తలే పరిపాలనలో కేంద్రబిందువుగా ఉంటారని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, రాబోయేది జగనన్న ప్రభుత్వమే అని నమ్మకంగా చెప్పారు. 18 నెలల కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శిస్తూ, పేదల పక్షాన పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు, రాష్ట్ర కార్యదర్శి మరియు రెడ్డెం వెంకట సుబ్బారెడ్డి, సెంట్రల్ ఆఫీసు పరిశీలకుడు శివా రెడ్డి, నియోజకవర్గం బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మండల పార్టీ మండల అధ్యక్షులు పలు ప్రజా ప్రతినిధులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**అంబేద్కర్ విగ్రహానికి పూల గజమాలతో నివాళులర్పించిన,,,,, బిజెపి నాయకులు దేశాయ్ గురురాజ్,,,,,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 6





రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసీ ఘనంగా నివాళు లర్పించిన బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఎమ్మిగనూరులో ఘన నివాళు లర్పించారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు గురురాజు దేశాయ్ పూలమాల వేసి, ప్రగాఢ గౌరవాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా గురురాజు దేశాయ్ మాట్లాడుతూ.. దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన వేసిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షించారు. రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు హక్కులను కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సినియర్ బిజెపి నాయకులు లలిత్ జైన్ , మాజీ కౌన్సిలర్ శిల్పీ బాస్కర్, బిజెపి నాయకురాలు పద్మవతి, ఎల్ ఎల్ సి చైర్మన్ రామన్నగౌడు, బిజెపి జిల్లా మాజి ఉపాధ్యక్షుడు బి ఎల్ నారాయణ, ఎమ్మిగనూరు పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి రాంచరణ్, కురువ బడే సాబ్ ఎమ్మిగనూరు మండల ప్రధాన కార్యదర్శి, గాజుల సురేంద్ర 29 ఇంచార్జ్, సినియర్ బిజెపి నాయకులు మెకానిక్ శ్రీను, కాసిం నాయుడు 6 వార్డు ఇంచార్జ్, మజార లోకేష్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, బిజెపి నాయకులు కె శివ, డానియల్, విక్టర్, మైనారిటి నాయకులు అబ్దుల్, గని, మరియు బిజెపి సోషల్ మీడియ కన్వినర్ దండు వీరేష్, బీజేపీ శ్రేణులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.



## మాల మహానాడు ఆధ్వర్యంలో అన్నదానం

**అట్టడుగు అడుగు వర్గాల అభివృద్ధి చెందినప్పుడే అంబేద్కర్ కు ఘన నివాళి – బద్వేల్ డివిజన్ ప్రెసిడెంట్ జక్కుల కిరణ్**

రంగసముద్రం. డిసెంబర్ 6 (పల్లె వెలుగు)



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతిని పురస్కరించుకొని కడప జిల్లా కమిటీ ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు జక్కుల కిరణ్ ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండల పరిధిలో గల యానాది కాలనీ లో గ్రామస్తుల సమక్షంలో అంబేద్కర్ గారికి ఘన నివాళి అర్పించి,అడవి బిడ్డలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి చెందితే అదే అంబేద్కర్ గారికి ఘనమైన నివాళి అని,ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేసి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని అప్పుడే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు అభివృద్ధి చెంది అంబేద్కర్ కలలుగన్న స్వరాజ్యం వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో %వాాఖచీ% మండలాధ్యక్షుడు మోటపోతుల యోహాన్,యూత్ ప్రెసిడెంట్ అభిషేక్ ,పోరుమామిళ్ల వర్కింగ్ ప్రెసిడెంట్ చాటకొండు విజయ ప్రతాప్, పట్టణ అధ్యక్షులు జింకతోటి విజయ్, శ్రీపతి కిషోర్,కళాసాగర్,మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగాడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

ఆళ్లగడ్డ ప్రతినిధిడిసెంబర్ 6, పల్లె వెలుగు



అణగారిన వర్గాల కోసం పోరాటం చేసిన మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని ఆళ్లగడ్డ ఎస్సీ, బిసి, ముస్లిం మైనారిటీ వర్గాల నాయకులు తెలిపారు. శనివారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల సెంటర్ లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ యస్ పి కన్వీనర్ కళ్యాణ్, మాల మహానాడు కర్నూల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు దశమి ప్రసాద్, మాల మహానాయకుడు కుందవరం మునయ్య ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులుకె పి ఓబులేసు, జిల్లా ఎం ఎస్ పి అధికార ప్రతినిధి తిరుపతయ్య మాదిగ, ఆళ్లగడ్డ మున్సిపల్ ఏడవ వార్డు కౌన్సిలర్ బాబు,ఏపీ స్టేట్ బట్రాజుల సంఘం ప్రెసిడెంట్ ప్రసాద్ రాజు, గవర్నమెంట్ కాలేజీ ఉమ్మడి కర్నూలు జిల్లా జూనియర్ కాలేజస్ నాన్ టీచింగ్ అసోసియేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ రత్నాకర్, నంద్యాల జిల్లా ఎం ఎస్ పి, ఎం.ఆర్.పి.ఎస్ ఆళ్లగడ్డ మండల అధ్యక్షుడు రాజేష్ మాదిగ, భారత ఐక్య విద్యార్థి సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి పాతూరు చెన్నయ్య, రత్నమయ్య, మాల మహానాడు అభివృద్ధి సంఘం నాయకులు పెన్నెం సుధాకర్, మాలమహానాడు నంద్యాల జిల్లా ఇంచార్జి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ స్థాపనలో ఎస్ హెచ్ జి మహిళలు అవగాహన కలిగి యూనిట్ల స్థాపన ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ డిసెంబర్ 6 పల్లె వెలుగు**

భీమవరం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అండ్ డిఆర్డిఏ సంయుక్తంగా నిర్వహించిన "ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకం" ద్వారా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఇప్పటికే స్థాపించిన యూనిట్లకు ఆధునిక సాంకేతికతను జోడించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రాజెక్టు వ్యయంలో 90% రుణ సౌకర్యాన్ని 35 శాతం సబ్సిడీతో అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వ్యాపారాభివృద్ధికి ఆలంబించాల్సిన ఆధునిక పద్ధతులు, పరికరాల వాడకం తదితర విషయాలను, నిపుణులచే సూచనలు, మెరుగైన శిక్షణను అందజేయడం జరుగుతుందన్నారు. యూనిట్లు స్థాపన, ఉత్పత్తి కన్నా మార్కెటింగ్ చాలా ప్రధానమైనదని, బ్రాండింగ్ కూడా అవసరం అన్నారు. పెద్ద బ్రాండ్లకు దీటుగా, పోటీగా నిలవడానికి కావలసిన బ్రాండింగ్ %ఢ% మార్కెటింగ్ సౌకర్యాలను కల్పిస్తూ పోటీని తట్టుకోవడానికి కావలసిన మెలుకువలు, అవలంబించాల్సిన పద్ధతులపై శిక్షణ కూడా అందించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల పైబడిన వారు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ స్థాపనకు అర్హులన్నారు. లబ్ధిదారులు సంబంధిత రిసోర్స్ పర్సన్ గానీ, జిల్లా అధికారిని గాని సంప్రదించి ఆన్లైన్ నందు నమోదు చేసుకోవాలని, లబ్ధిదారుడు బ్యాంక్ ను స్వయంగా ఎంపిక చేసుకునే సౌకర్యం ఉందన్నారు. పూర్తి సమాచారం కోసం %షిషి జూఎటఎముజూ.శీతీస్త్ర% లో పరిశీలించవచ్చని తెలిపారు. రానున్న మూడు నెలల్లో జిల్లాలోని ప్రతి మండలంలో కనీసం 10 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ఎస్ హెచ్ జి లు ముందుకు రావాలన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిఆర్డిఏ అధికారులకు సూచించారు. ఎంపిక అనంతరం ఫార్వర్డ్, బ్యాక్ వర్డ్, మార్కెటింగ్, లింకేజ్, బ్రాండింగ్, ప్యాకింగ్ లో శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. ఫిష్ ఐస్ బాక్స్ లు, ఎఫ్ బి ఓ ప్రొక్యూర్మెంట్, మిషనరీ, డ్రై ఫిష్ లబ్ధిదారులను గుర్తించాలని ఫిషరీస్ అధికారికి తెలిపారు. అలాగే క్యాటిల్ ఫీడ్ యూనిట్ల స్థాపనకు ప్రోత్సహించాలని పశుసంవర్ధక శాఖ అధికారికి తెలిపారు. పీఎంఎఫ్ఎంఈ పథకాన్ని ఉద్యానవన సాగులో ముందుకు తీసుకెళ్లాలని ఉద్యానవన అధికారికి సూచించడం జరిగింది.

ఈ సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ సాయి శ్రీనివాస్, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎ.నాగేంద్ర ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు. మంగపతి రావు, హార్టికల్చర్ అధికారి శ్రీలక్ష్మి, డి ఆర్ డి ఏ ఏపిడి కుసుమ కుమారి, హార్టికల్చర్ డిఆర్పిలు, డిఆర్డిఏ సిబ్బంది, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఎస్ హెచ్ జి లు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరంబ్యూరో చీఫ్: డిసెంబర్ 6, పల్లె వెలుగు**

యువత దేశానికి దిశా నిర్దేశమని, అదే స్థాయిలో ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి సురక్షితమైన వాహన చోదన ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం బివి రాజు కూడలి నుండి ఏర్పాటుచేసిన ట్రాఫిక్ పై అవగాహన త్రీ కే రన్ ర్యాలీని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, పెద్ద ఎత్తున కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు, ప్రజలు, అథ్లెటిక్స్, వాకర్స్ అసోసియేషన్స్ పాల్గొని త్రీ కే రన్ ను జువ్వలపాలెం రోడ్ లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు కొనసాగించాయి. సుమారు ఐదు కిలోమీటర్ల పరిధిలో సాగిన త్రీ కె రన్ లో వందలాదిమంది పాల్గొని పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిబంధనలపై ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ, రహదారి భద్రత మనందరి బాధ్యత, హెల్మెట్ ధారణ ప్రాణానికి రక్షణ, అధిక వేగం పొంచిఉన్న ప్రమాదం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదు, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం అత్యంత ప్రమాదం, మద్యం సేవించి వాహనం నడపరాదు అనే స్లోగన్లతో పట్టణ ప్రాంతమంతా మారుమోగింది. ఉదయం పూట చలి తీవ్రత ఎక్కువగా ఉన్న ఉదయం ఆరు గంటలకే పెద్ద ఎత్తున విద్యార్థులు, ప్రజలు కూడలికి చేరుకోవడం ఆశ్చర్యపరిచింది.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఒక ప్రాణాన్ని కోల్పోతే వారి కుటుంబమే కాకుండా, ఎన్నో కుటుంబాలపై దాని ప్రభావం ఉంటుందని, ట్రాఫిక్ నిబంధనలను ప్రజలు, ముఖ్యంగా యువత తప్పనిసరిగా పాటించి సురక్షితమైన చోధన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒక్కొక్క సారి ప్రమాద సమయంలో కుటుంబ యజమానిని లేదా చేతికి అంది వచ్చిన కుమారుడను, ఇలా పలువురు ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని, అలా జరిగిన కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితుల్లో చిన్నాభిన్నం అవుతాయని, చేతికి అంది వచ్చిన కుమారుడు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం యొక్క బాధ వర్ణనాతీతం అన్నారు. యువత తల్లిదండ్రులు చెప్పిన మాటలను పెడచెవిన పెట్టకుండా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రమాదాలు జరిగిన సందర్భంలో హెల్మెట్ ధరించిన వారు ఎందరో ప్రమాద నుండి ప్రాణాలను రక్షించుకోగలిగారన్నారు. హెల్మెట్ పెట్టుకోవడం అంటే బెల్టు వదిలేయడం కాదని బెల్ట్ కూడా లాక్ చేసుకోవాలని, ప్రమాదం జరిగిన సందర్భంలో అప్పుడే హెల్మెట్ ఊడకుండా ఉంటుందన్నారు. యువత ట్రాఫిక్ రూల్స్ పాటించడంతోపాటు, ఫిట్ ఇండియా స్ఫూర్తితో ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు.

జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ యువత, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా మరొకరికి %ష్ట్ర%ఆదర్శంగా ఉండాలని, అప్పుడే ప్రమాదాలను నియంత్రించగలమన్నారు. నిబంధనలు అతిక్రమించి ఎవరు అపరాధ రుసుము చెల్లించే పరిస్థితి తెచ్చుకోవద్దని సున్నితంగా హెచ్చరించారు. హెల్మెట్ ధరించకపోతే రూ.1000/-, అతివేగంతో వాహనాలను నడిపితే రూ.1000/-, ట్రిపుల్ రైడింగ్ రూ.1,500/-, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపితే రూ.1,500/-, మద్యం సేవించి వాహనం నడిపితే రూ.10,000/- అపరాద రుసుము విధించడం జరుగుతుందని సూచించారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని, అలాగే ఆరోగ్యవంతమైన, సురక్షితమైన జీవనానికి దోహదపడుతుందన్నారు. మన వాహన ప్రయాణం రోడ్డుమీద నడిచేవారికి ప్రమాదకరంగా ఉండకూడదు అన్నారు. త్రీ కే రన్ ప్రారంభానికి ముందు "ఫిట్ ఇండియా" కాన్సెప్ట్ తో శారీరక దారుణ్యంపై అవగాహన కల్పించేందుకు విష్ణు కాలేజీ విద్యార్థులు లఘు ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకున్నది. చివరిగా ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు హెల్మెట్ ధరించకపోవడం వలన జరిగే అనర్ధంపై లఘు ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. తల్లి హెల్మెట్ పెట్టుకోమని చెప్పిన, ఏం కాదు అంటూనే బైక్ మీద వెళ్లిన యువకుడు రోడ్డు యాక్సిడెంట్ లో మరణించడం ఇతివృత్తం అందరి కళ్ళు చెమర్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, భీమవరం ఆర్టీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద, జిల్లా రవాణా అధికారి కృష్ణారావు, మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ ఏ.రాంబాబు, డిపిఓ ఎం. రామ్నాథ్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ విజయ్, డీఈవో ఇ.నారాయణ, డివిస్డివో దాసు, ఎల్ డి ఎం ఏ.నాగేంద్ర ప్రసాద్, ఎంహెచ్ఓ సోమశేఖర్, రెడ్ క్రాస్ ప్రతినిధి గోపిశెట్టి రామకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్ ఆర్ కె ఆర్, బివి రాజ్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళి...

### రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం...



**రాజుపాలెం డిసెంబర్ 6 పల్లె వెలుగు**

రాజుపాలెం మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల ఉపాధ్యక్షులు మారయ్య మాట్లాడుతూ, ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బలుడు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంటరానితనాన్ని నిర్మూలించుటకు అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని వారు అన్నారు, దేశ ప్రజల కోసం వెనుకబడిన వర్గాల కోసం తన కుటుంబాన్ని కూడా పోగొట్టుకున్న గొప్ప మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు ఆవేదన వ్యక్తం చేశారు, అన్ని కులాలు అన్ని మతాల వర్గాల వారికి సమన్యాయ హక్కులను కల్పించుటకు ఓటు హక్కును తీసుకువచ్చి వెనకబడిన వారు కూడా ప్రతి ఒక్కరు రాజకీయంగా ఎదగాలనే కృషిచేసిన గొప్ప మహానుభావుడని వారన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని పేపర్ల పైనే కాకుండా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు అంబేద్కర్ ఆశయాల కోసం విద్యార్థులుగా నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం...

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించిన.,,,,

# నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 6**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి యేసురాజు టౌన్ ప్రెసిడెంట్ ప్రసన్న మరియు ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షులు పుట్టపాశం మారెప్ప ఆధ్వర్యంలో ముఖ్యఅతిది గా జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరి కోట బతుకమ్మ ఘన నివాళులు అర్పించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాల వేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముందుగా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ముందుగా ఆయనకు పూలమాల వేసి మౌనం పాటించిన తర్వాత ఆయన సేవలు కొనియాడుతూ ప్రపంచ మేధావి, మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి అలాగే గొప్ప సంఘసంస్కర్త మరియు బడుగు బలహీనుల ఆశాజ్యోతి అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1956 వ సంవత్సరం డిసెంబర్ 6వ తేదీ మరణించారు ఈ ప్రపంచ మేధావి మరణించినా కూడా ఆయన ఆశయాలు ఆయన రాసిన రాజ్యాంగం ద్వారా ఆయన భారతదేశంలో వీటి ద్వారా జీవిస్తున్నాడు, మన మధ్యలో బ్రతికి ఉన్నాడని చెప్పారు కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూబెన్,గోనెగండ్ల మండల అధ్యక్షులు దుగ్గెన్న మరియు సుమాల రమేష్,దుర్గన్న, ఆంధ్రియస్ పాల్గొన్నారు

## భారత రాజ్యాంగ నిర్మాత భారతీయుల రాజ్యాంగ మహాత్ముడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించిన విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు



ప్రొద్దుటూరు డిసెంబర్ 6 పల్లె వెలుగు

ప్రొద్దుటూరు పట్టణంలోని వ్యవసాయ శాఖ సలహా కేంద్రం నందు విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి వర్ధంతి పురస్కరించుకొని ఆయన భారతదేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకొని భారత దేశ ప్రజల కోసము అహర్నిశలు కృషి చేసి భారత రాజ్యాంగాన్ని దేశ అభివృద్ధి కోసం రాసిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆయన చేసిన సేవలను ఎన్నటికీ దేశం మరిచిపోదని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడటం జరిగింది అలాగే దళితుల అభ్యున్నతి కోసం దళితుల రాజకీయ ఎదుగుదల కోసం అనేక చట్టాలను ఆర్టికల్స్ను భారత రాజ్యాంగ మందు రూపొందించి విచ్చిన్న జాతుల అభివృద్ధి ధ్యేయంగా కృషి చేయడం జరిగిందని ఈ సందర్భంగా కొనియాడుతూ ఘన నివాళి అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ తాటి శీను యాదవ్, ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి, పి ఎస్ వై ఎఫ్ జిల్లా కన్వీనర్ బయన్న, ది పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి భాస్కర్,బాలయ్య యాదవ్, ఎంఆర్పిఎస్ నాయకులు పర్లపాడు చిన్నయ్య మాదిగ, చపాటి మనోహర్ మాదిగ కాంగ్రెస్ నాయకులు ఎల్లయ్య, మాల మహానాడు నాయకుడు సామెల్ ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకుడు రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## హెల్మెట్ ధరించని 39 మంది వాహనదారులకు 1,035రూ జరిమానా.

**- హనుమాపురం గ్రామం సమీపంలో 167 నం నేషనల్ హైవేలో నిర్వహించిన వాహన తనిఖీలు...**

**- వాహనదారులందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి...**

**- పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి వెల్లడి...**



( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం డిసెంబర్ 06 :- మండల పరిధిలోని హనుమాపురం గ్రామం సమీపంలో నేషనల్ హైవే 167 నందు శనివారం ఎస్ఐ నిరంజన్ రెడ్డి మరియు వారి సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించని 39 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి 1,035 రూపాయల చొప్పున జరిమానా విధించడమైనది. వాహనదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ నిరంజన్ రెడ్డి వాహనదారులకు వెల్లడించారు. ఈ సందర్భంగా మోటార్ సైకిల్ వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలపై ప్రత్యేక అవగాహనను ఆయన కల్పించారు...

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 6

అంబేద్కర్ విగ్రహానికి సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగయ్య , పూలమాలలతో నివాళులర్పించారు రంగయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ మరణించి 69 ఏళ్లు గడిచినా.. ప్రజలందరి దేవుడైన అంబేద్కర్ , ప్రతి ఒక్కరి మనసుల్లో చెరగని ముద్ర వేసారన్నారు.సమాజంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాలకు నేడు న్యాయం జరుగుతుందంటే అందుకు కారణం బాబా సాహెబ్ అంబేద్కరే నని,అణగారిన వర్గాల స్వరం బలంగా వినిపిస్తుందంటే అందుకు కారణం కూడా అంబేద్కర్ అని అంతేకాకుండా బడుగు, బలహీన వర్గాల వారికి రక్షణ లభించడం వెనక ఆయన చేసిన కృషి ఎనలేనిదనిసమాజంలో పేద, అణగారిన వర్గాలకు గౌరవం దక్కేలా చేయడంలో రాజ్యాంగం పాత్ర అమోఘమనిఅంతేకాకుండా పేద వర్గాల్లో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాలను రగిలించిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ఎందరో దళిత నాయకులు, బీసీ నాయకులు రాజ్యాంగ పదవుల్లో గౌరవంగా నిలుచున్నా,కోట్లాదిమంది ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నా.అది ఆ మహనీయుడు పెట్టిన బిక్ష అని. కొనియాడారు.
కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ నాయకులు పరమేష్, గోవిందు, రామ్, ముని, రాజోలుప్ప, రంగస్వామి, కృష్ణ సభ్యులు పాల్గొన్నారు





# రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఇన్చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి,,,



## ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మిగనూరు మండలంలో సిరాల దొడ్డి లో ప్రజల హృదయాలను తాకిన కోటి సంతకాల యాత్ర

రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కేవలం ఉద్యమం ప్రజల మనసులో నిండిపోయిన ఆశలు, అంచనాలు, అభిలాషల ప్రతిరూపం.ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి సిరాల దొడ్డి గ్రామానికి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిందివారి రాకను ఎదురు చూసిన గ్రామస్తుల కళ్లల్లోసంతోషపు వెలుగులుగౌరవ భావన
అప్యాయత నిండిన చిరునవ్వులుకలసి అమృతమయమైన ఆత్మీయతను గ్రామంలోచిన్న



పిల్లల పెద్దలు స్నేహపూర్వకంగా పలికిన తీరుమనసు ని హత్తుకునేలా నిలిచింది పూల హారాలు, గుమ్మం దగ్గర నిల్చుని చేతులు ఊపిన మహిళలువృద్ధులు రాజీవ్ రెడ్డిని పలకరించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ యువ నాయకులు గ్రామ యూత్ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి





ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 6

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక ఆదేశాల ప్రకారం,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని అత్యంత గౌరవప్రదంగా నిర్వహించారు.శిల్పా ఎస్టేట్‌లోని బుట్టా రేణుక కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం, అంబేద్కర్ విగ్రహం వరకు విశాల బైక్ ర్యాలీ రూపంలో కొనసాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఆయన సేవలను స్మరించుకొని నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు.ప్రజాస్వామ్య నిర్మాణంలో అంబేద్కర్ పాత్రను స్మరించుకుంటూ ఆయన బోధనలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన చూపిన మార్గమే దేశానికి పునాది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించే సంకల్పంతో ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రతి ఇంటికీ ప్రభుత్వ సేవలను చేరువ చేసిందని పేర్కొన్నారు. ఇది అంబేద్కర్ గారి సమానత్వ దృక్పథానికి నిజమైన ప్రతిబింబమని అన్నారు.అంబేద్కర్ కలలుగన్న విద్యా సాధికారత దిశగా గత జగన్ ప్రభుత్వం అమలు చేసిన “జగనన్న విద్యా దీవెన”, “జగనన్న వసతి దీవెన”, “నాడు%-%నేడు పాఠశాలల అభివృద్ధి కార్యక్రమం” వేలాది పేద విద్యార్థుల భవిష్యత్తును వెలుగులోనికి తీసుకొస్తున్నాయని నాయకులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం అంబేద్కర్ చూపిన దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని అభినందించారు.మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం చేపట్టిన “చేయూత” వంటి పథకాలు, సొంత ఆదాయ మార్గాలను పెంచేందుకు స్వయం సహాయక సంఘాలకు సరళమైన రుణాల అందుబాటు, మహిళలకు గౌరవం%-%అవకాశాలు కల్పించే సంక్షేమ కార్యక్రమాలు అన్ని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నాయని వ్యాఖ్యానించారు.నవరత్నాల పథకాల ద్వారా పేదలకు ఉచిత గృహాలు కేటాయించడం, జగనన్న కాలనీలు ఏర్పాటు చేయడం ద్వారా వేలాది నిరుపేద కుటుంబాలకు గృహసౌభాగ్యం అందించారని నాయకులు ప్రశంసించారు. ఇది అంబేద్కర్ సామాజిక పునర్నిర్మాణ సిద్ధాంతాల





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com